సంపుటి 1, సంచిక 13

న్యూ ఇండియా సమాచార్

జనవరి 01-15, 2021
ఉచిత పంపిణీ కోసం

నూతన ఆకాంక్షలు నవోదయం

కొత్త కలల సాకారానికి కృషి

కేంద్రంలో ప్రజానుకూల ప్రభుత్వం వల్ల నవభారత స్వప్నం సాకారమవుతోంది.

కవర్ ఫోటో | సూర్యుని తొలి కిరణాలు పడే అరుణాచల్ ప్రదేశ్, తవాంగ్ జిల్లాలోని డాంగ్ గ్రామం

ఆత్మనిర్భర్ భారత్ ఛాంపియన్లు

ధనిరామ్ సగ్గు

ఇన్నోవేటివ్ కార్పెంటర్

పంజాబ్ లోని జిరాక్ పూర్ కి చెందిన కార్పెంటర్ లాక్ డౌన్ ఇబ్బందులను దాటేందుకు కలపతో సైకిల్ తయారుచేశాడు.

అతను కనుగొన్న పర్యావరణ మిత్రమైన ఇన్నోవేషన్ కు కెనడా నుంచి ఆర్డర్లు వస్తున్నాయి.

కేవలం 4 నెలల కాలంలో అతను తయారుచేసిన ఉత్పత్తి రూ.15,000కి అమ్ముడుపోతోంది.

రోషన్ రే

పర్యావరణ హితమైన సృజనాత్మక ఆవిష్కరణ

రోషన్ రే ప్రారంభించిన సీడ్ పేపర్ ఇండియా పాత దుస్తులను కళాత్మకంగా వాటిలో విత్తనాలు పెట్టడం ద్వారా బయో డీ గ్రేడబుల్ పేపర్ గా ఉత్పత్తి చేస్తోంది.

విజిటింగ్ కార్డులు / వెడ్డింగ్ కార్డులుగా తయారుచేసేందుకు ఉపయోగపడే ఆ పేపర్ ను ఆ తర్వాత వాటిలో అమర్చిన విత్తనాల సహాయంతో మొక్కలు. కూరగాయలు, పూలు పండించేందుకు కుండల్లో మొలకెత్తిస్తున్నారు.

అలోవెరా గ్రామం

రాంచిలోని దేవ్రి గ్రామానికి చెందిన ఉత్తేజిత గాథ

అధిక సంఖ్యలో ఓషధి మొక్కలు పెంచిన దేవ్రి గ్రామానికి అలోవెరా గ్రామంగా నామకరణం చేశారు.

గతంలో ధాన్యం పండించడం ద్వారా నెలకి రూ.3,000 సంపాదించే ఈ గ్రామస్థులు ఈ కొత్త ఆర్థిక అవకాశంతో ఆనందంగా ఉన్నారు.

ఈ ఏడాది ధాన్యం కళ్లాల్లో పని చేయడంతో పాటు వారు అలోవెరా ఆకులు విక్రయించడం ద్వారా ఆదాయం పెంచుకోగలిగారు. లాక్ డౌన్ సమయంలో వారి ఆదాయాలు సుమారు రెట్టింపు అయ్యాయి.

అమ్మ బాఘి

ఎంటర్ ప్రెన్యూర్, అరుణాచల్ మహిళల సాధికారత

ఇటానగర్ కు చెందిన బాఘి మారుమూల గ్రామాల మహిళలకు హస్తకళా ఉత్పత్తులు, బొమ్మల తయారీపై శిక్షణ ఇస్తున్నారు.

లాక్ డౌన్ సమయంలో స్థానిక సాంప్రదాయిక కళలను ప్రోత్సహించడం కోసం గ్రామీణ మహిళలు బొమ్మలు, ఆటబొమ్మలు తయారుచేయడంపై దృష్టి పెట్టారు.

కష్టించి పని చేయడం, నిర్ణయాత్మక వైఖరి విషయంలో ఆమె తననే ఒక ఉదాహరణగా చూపడంతో పాటు తన బాటలో ఇతర మహిళలకు కూడా సాధికారం చేస్తున్నారు.

న్యూ ఇండియా

సమాచార్

సంపుటి 1, సంచిక 13 జనవరి 01-15, 2021

లోపల పేజీల్లో

1	సంపాదకీయం	పేజీ. 02
2	మెయిల్ బాక్స్	పేజీ. 03
3	విజన్	పేజీ. 04-05
4	స్వచ్ఛ భారత్ కార్యక్రమం	పేజీ. 06
5	యువజన వ్యవహారాలు	పేజీ. 07-09
6	మహిళా సాధికారత	పేజీ. 10
7	ఉజ్వల పథకం	పేజీ. 11
8	రైల్వేలు	పేజీ. 12
9	జల్ జీవన్ కార్యక్రమం	పేజీ. 13
10	వ్యవసాయ సంస్కరణలు	పేజీ. 14
11	ఇంధన విప్లవం	పేజీ. 15
12	స్వామిత్వ పథకం	పేజీ. 16
13	విద్య	పేజీ. 17
14	ఆరోగ్యం	పేజీ. 18-20
15	విజ్ఞానం, సాంకేతికత	పేజీ. 21
16	శంకుస్థాపన కార్యక్రమం	పేజీ. 22-23
17	ఆర్థిక వ్యవస్థ	పేజీ. 24-26
18	కాశీ విశ్వనాథ్ ధామ్	పేజీ. 27
19	పాస్ పోర్ట్ సేవ కార్యక్రమం	పేజీ. 28-30
20	మౌలిక వసతులు	పేజీ. 31
21	న్యాయ సంస్కరణలు	పేజీ. 32
22	పరిపాలన	పేజీ. 33
23	జమ్ము కశ్మీర్, లద్దాఖ్	పేజీ. 34-35
24	కుంకుమపువ్వు సాగు	పేజీ. 36
25	భద్రత	పేజీ. 37-39
26	మంత్రిమండలి నిర్ణయాలు	పేజీ. 40

సంపాదకుడు
కె.ఎస్. ధత్వాలియా, పిడిజి, పిఐబి, న్యూఢిల్లీ

కన్సల్టింగ్ ఎడిటర్
వినోద్ కుమార్
సంతోష్ కుమార్

అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్
శరత్ కుమార్ శర్మ

డిజైనర్
రవీంద్ర కుమార్ శర్మ

ముద్రణ, ప్రచురణ
సత్యేంద్ర ప్రకాష్, డిజి, బిఒసి
తరఫున బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ & కమ్యూనికేషన్స్

Printed at
Infinity Advertising services Pvt.Ltd.
FBD-One Corporate Park, 10th floor,
New Delhi-Faridabad border, NH-1,
Faridabad-121003

ప్రచురించిన వారు బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ & కమ్యూనికేషన్, రెండో అంతస్తు, సూచనా భవన్, న్యూఢిల్లీ -110003

NEW INDIA SAMACHAR

ఆర్ఎన్ఐ దరఖాస్తు నంబర్ : DELTEL/2020/78829

response-nis@pib.gov.in

సంపాదకీయం

సాదర నమస్కారం,

మీ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఈ ఏడాది అందరికీ ఎంతో ప్రత్యేకం. గడిచిపోయిన దశాబ్ది మిగిల్చిన కొన్ని చేదు అనుభవాలను మరిచిపోయి మనందరం కొత్త ఆశలతో కొత్త దశాబ్దిలోకి ప్రవేశిస్తున్నాం. అయితే ప్రతీ ఒక్క సంక్షోభంలోనూ మనం నేర్చుకునే పాఠం కూడా ఒకటుంటుంది. ప్రతీ ఒక్క పరిస్థితిలోనూ ఆశావహ వైఖరి అనుసరించడమే మన దృక్పథం కావాలి.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ వైఖరి ఎప్పుడూ ఆశావహంగానే ఉంటుంది. మనం ఒక గ్లాసును ఎప్పుడూ సగం ఖాళీగా, సగం నిండుగా చూడాలని ఆయన తరచు చెబుతూ ఉంటారు. ప్రస్తుత సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకోవాలని ఆయన ఉద్బోధించారు. ఆయన చేపట్టిన చర్యలు ఊతంగా ఆత్మ నిర్భర్ భారత్ ప్రచారం ఒక ప్రజా ఉద్యమంగా మారింది. ప్రజలందరూ ముక్తకంఠంతో "స్థానికం కోసం గళం" విప్పే వాతావరణం ఏర్పడింది. గత ఆరు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం దృఢమైన నిర్ణయాలు తీసుకోవడం, వాటిని కట్టుదిట్టంగా అమలుపరచడంతో దేశం నవోదయాన్ని వీక్షిస్తోంది.

ఈ ఆరు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం 450 పథకాలను క్షేత్ర స్థాయిలో అమలుపరిచింది, ప్రస్తుతం "న్యూ ఇండియా సమాచార్" సంచికలో వాటిలో నుంచి ఎంపిక చేసిన 21 అంశాలపై దృష్టి సారిస్తూ దేశంలో నవోదయం ఏ విధంగా ఏర్పడుతోంది, ఆశలు ఎలా చిగురిస్తున్నాయి వివరంగా తెలియచేసే ప్రయత్నం చేశాం.

భారతదేశ విజయం దేశానికే పరిమితం కాదు. 21వ శతాబ్దిలోని ఈ కొత్త దశాబ్దిలో యావత్ ప్రపంచానికి ఆశ తీసుకురాగల శక్తిగా భారత్ మారుతోంది.

అభివృద్ధిలో నవోదయం కనిపిస్తున్న ఈ తరుణంలో ప్రజల ఆశలు, అంచనాలు తీరేలా చేసేందుకు జరుగుతున్న ప్రయత్నానికి 130 కోట్ల మంది భారతీయుల మద్దతు అత్యంత కీలకం.

మరోసారి మీ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.

మీ అమూల్యమైన సలహాలు, సూచనల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాం.

మీ అభిప్రాయాలు మాకు తెలియజేయండి. :

చిరునామా : బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ అండ్ కమ్యూనికేషన్,
రెండవ అంతస్తు, సూచనా భవన్, న్యూఢిల్లీ –110003
e–mail : response–nis@pib.gov.in

మీ అందరి ఆశీస్సులతో

K S Dhatwalia

(కె.ఎస్. ధత్వాలియా)

మెయిల్ బాక్స్

ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం సగటు ప్రజలకు అందిస్తున్నందుకు అభినందనలు. ఈ పత్రిక డిజైన్ చాలా బాగుంది. పాఠకులకు ప్రయోజనకరంగా ఉంది.

ఈ పత్రిక ప్రతిని పంపడానికి నన్ను ఎంపిక చేసినందుకు మీకు ధన్యవాదాలు.

పాఠకుల సంఖ్య పెంచడానికి నేను మీ మెయిల్ ఐడిని నా బంధుమిత్రులకు పంపవచ్చునా?

msk141958@gmail.com

న్యూ ఇండియా సమాచార్ టీమ్ కి నా అభినందనలు తెలియచేస్తున్నాను. మేం తేలిగ్గా చదివేందుకు వీలుగా ఈ పత్రిక పిడిఎఫ్ ప్రతిని మా మెయిల్ కు పంపాలని అభ్యర్థిస్తున్నాను.

hardie.desai@gmail.com

చక్కని సమాచారంతో అందంగా డిజైన్ చేసిన పత్రిక న్యూ ఇండియా సమాచార్. ఇది విదేశాల్లో కూడా అందుబాటులో ఉంటుందని ఆశిస్తున్నాను. ఈ అద్భుతమైన పత్రికను మనం ప్రపంచం అంతటా విస్తరించేలా చేయాలి, నేను ఒక చిన్న సలహా ఇవ్వాలనుకుంటున్నాను. ప్రతీ ఒక్క సంచికలోనూ దేశానికి చెందిన అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తలు ముకేశ్ అంబానీ, మల్లికా శ్రీనివాసన్, వేణు శ్రీనివాసన్, ఆనంద్ మహీంద్రా, సోనాలికా మిట్టల్, ఎస్కార్ట్స్ నందా, మురుగప్ప సిఇఒ వంటి ప్రముఖులతో వారు దేశానికి ఎలా విలువ జోడించగలరో తెలియచేసే ఇంటర్వ్యూ ఒకటి ప్రచురించండి. స్టార్టప్ లు, చిన్న ఎంటర్ ప్రెన్యూర్లకు ఇది చక్కని బూస్టర్ అవుతుంది.

ధన్యవాదాలు, వందనాలు

vsp@tafe.com

ఆర్థిక వ్యవస్థ తాజా స్థితిపై విలువైన సమాచారం అందించినందుకు ధన్యవాదాలు. జాన్ భీ ఔర్ జహాన్ భీ వాస్తవ స్ఫూర్తితో ఆర్థిక వ్యవస్థను తిరిగి అభివృద్ధి పట్టాల పైకి ఎక్కించేందుకు ప్రభుత్వం ప్రకటించిన కట్టుబాటును, సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకుంటున్న తీరుకు ఈ సంచిక ఒక నివాళి వంటిది.

మహామన మదన్ మోహన్ మాలవీయ నివాళి చదవదగిన అద్భుత కథనం.

ధన్యవాదాలు, అభినందనలు

sahab_singh2006@yahoo.com

ప్రభుత్వ కృషికి సంబంధించి సమాచారం అందించిన చక్కని పత్రిక ఇది. వ్యవసాయాధారిత ఉత్పత్తుల క్రయవిక్రయాలు, మరిన్నిఅంశాలపై లాభదాయకమైన సమాచారం రిటైలర్లకు, హోల్ సేలర్లకు అందించే వేదికగా భారతీయ కిసాన్ పత్రిక (నెలవారీ) ఒకటి కూడా ప్రచురించాలన్నది నా సలహా. రైతులకు అందుబాటులో ఉండే కొత్త టెక్నాలజీలు, వ్యవసాయ పరిశ్రమలకు ప్రభుత్వం ఏం చేస్తోంది అనే సమాచారం ఆ పత్రికలో అందించాలి.

వందనాలు

bhilaicalibration@gmail.com

దిగులు ఇక గతం-ఆశకు స్వాగతం

కొవిడ్-19 మహమ్మారితో ప్రారంభమైన 2020 సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా ప్రజల జీవితాలను ప్రభావితం చేయడంతోనే ఆగలేదు. ఆర్థిక వ్యవస్థపై అది చూపిన ప్రభావం కూడా తక్కువేమీ కాదు. ఈ సంక్షోభాన్ని అవకాశంగా మార్చుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్థానికం కోసం నినదించాలని, అదొక్కటే స్వయం సమృద్ధ భారత్ కు బాటలు వేస్తుందని ప్రజలకు పిలుపు ఇచ్చారు. ప్రధానమంత్రి చెప్పిన ఈ మాటలను ప్రజలు తుచ తప్పకుండా ఆచరించడంతో ఆర్థిక వ్యవస్థలో వి-షేప్ ఆర్థిక రికవరీని దేశం వీక్షించగలిగింది.

2020 సంవత్సరం మానవాళికి ఒక పీడకల వంటిది. అందులోనూ గత 9 నెలల కాలం అత్యంత బాధాకరమైనది. కొవిడ్-19 మహమ్మారి మానవాళిపై చూపించిన వినాశకరమైన ప్రభావం కారణంగా 2020 సంవత్సరాన్ని ఒక పీడకలగా మరిచిపోవాలని చాలా మంది ఆత్రంగా ఎదురు చూస్తున్నారు. అయితే 2021 సంవత్సరాన్ని 134 కోట్ల మంది ప్రజల సామాజిక, ఆర్థికాభివృద్ధిలో కొత్త శకాన్ని ఆవిష్కరించగల పరివర్తిత సంవత్సరంగా చూడాలి.

2020 మార్చి నుంచి ఏర్పడిన అసాధారణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే మెట్రో నగరాల నుంచి పల్లెల వరకు గల పురుషులు, మహిళలు, పెద్దల నుంచి పిల్లల వరకు అందరి ముందున్న ప్రధాన సవాలు సాధారణ స్థితి పునరుద్ధరణ.

ప్రధాన మంత్రి నరేంద్రన మోదీ మార్గదర్శకంలో దశల వారీగా దేశ జనాభా అందరికీ వ్యాక్సినేషన్ అందించేందుకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఆరోగ్య సంరక్షణ రంగంలోని పోరాట యోధులు 24 గంటలూ నిరంతర నిఘా కొనసాగిస్తూ వీలైనన్ని ప్రాణాలు కాపాడేందుకు చేస్తున్న కృషి భవిష్యత్తులోకి నడిచేందుకు కొత్త ఆశను, అవకాశాన్నికలిగిస్తోందని చెప్పడం వాస్తవంగా చేయడం కన్నా చాలా తేలిక. ఎల్లప్పుడూ ఆశావహులుగా ఉండే మీరు కొవిడ్ అనంతర శకంలో కోట్లాది మంది భారతీయులు మార్పునకు చోదక శక్తులుగా ఉంటారని భావించవచ్చు.

రాబోయే కాలంలో ప్రపంచం గతంలో వలెనే ఉంటుందని కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలికేందుకు సమాయత్తం అవుతున్న మనం భావించకూడదు. జీవనశైలి, ఆర్థిక వ్యవస్థ, ప్రవర్తనాపరమైన ధోరణులు అన్నింటిలోనూ మార్పులు చోటు చేసుకుంటాయి. భారతదేశం అందుకు అతీతం కాదు. ఇబ్బందులు కనీస స్థాయిలోనే ఉండేలా చూస్తూ ఈ పరివర్తనకు కృషి చేయడం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ ప్రాధాన్యత. ఈ మహమ్మారి సృష్టించిన సంక్షోభాన్ని దీటుగా ఎదుర్కొనేందుకు, స్వాతంత్ర్యానంతర కాలంలోనే అత్యంత సంక్లిష్ట

సానుకూలాంశాలు

- ఎగుమతులు, సేవల విభాగంలో కొత్త సంవత్సరం ఒక నవశకానికి శ్రీకారం చుట్టగలదు.
- 2020 సెప్టెంబర్ లో భారత వాణిజ్య ఎగుమతులు ముందు ఏడాది ఇదే నెలతో పోల్చితే 5.99 శాతం వృద్ధితో 2758 కోట్ల డాలర్లకు చేరడం కొత్త ఆశలు చిగురింపచేస్తున్నాయి.
- కొవిడ్-19 సమయంలో వరుసగా రద్దవుతున్న ఆర్డర్ల కారణంగా ఎంతో సాహసోపేతంగా పోరాడిన భారత సర్వీస్ ప్రొవైడర్లు 2020 అక్టోబర్ నెలలో ఏర్పడిన వృద్ధితో పాజిటివ్ జోన్ లోకి ప్రవేశించారు.
- ప్రపంచవ్యాప్తంగా కొవిడ్-19 సంబంధిత పరిమితులున్నప్పటికీ మన సర్వీస్ ప్రొవైడర్లు ప్రపంచంలోనే అత్యుత్తమమైన సేవలందించేందుకు కట్టుబాటు ప్రదర్శించారు.

నాయకత్వ క్షణాలు గల ఆయన ఏ అవకాశాన్ని వదులుకోలేదు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సమాజంలోని విభిన్న వర్గాలతో జరిపిన సంప్రదింపులలో తిరిగి హామీ ఇచ్చినందువల్ల విభిన్న రంగాలకు మరింత మద్దతు లభిస్తుంది. ఒకపక్క ఆరోగ్య వైపరీత్యం సృష్టించిన ప్రతికూల ప్రభావాన్ని దీటుగా ఎదుర్కొంటూనే ఆహార ధాన్యాల నుంచి నగదు మద్దతు వరకు, రుణాల నుంచి సబ్సిడీల వరకు అన్నింటిలోనూ ముందుకు నడిచింది.

ఆరు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం లక్ష్యంగా విధానాలు రూపొందించింది. గరిష్ఠ పారదర్శకత, ఉన్నత స్థానాల్లో అవినీతిని కట్టడి చేయడం, ప్రభుత్వ సర్వీసుల డిజిటైజేషన్ వంటి చర్యలతో అవినీతి గణనీయంగా తగ్గింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రజల్లో అసాధారణమైన విశ్వాసం, నమ్మకం ఏర్పడ్డాయి.

నూతన సంవత్సర శుభోదయ వేళ ఆశలు, ఆకాంక్షలు మరింత ఎక్కువగా తీరగలవన్న ఆశ ఏర్పడింది. మే 13వ తేదీ నుంచి మూడు విడతలుగా ప్రకటించిన రూ.29.87 లక్షల కోట్ల విలువ గల ఆత్మ నిర్భర్ భారత్ ప్యాకేజి అందించిన మద్దతుతో ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవం సాధిస్తున్న సంకేతాలు వెలువడ్డాయి. భారత ప్రజలు ప్రదర్శించిన సంయమనం, బలమైన ఆర్థిక పునాదులు అభివృద్ధిలో కొత్త శకానికి ప్రభుత్వం బాటలు వేయగలిగింది. మహమ్మారి కారణంగా ఏర్పడిన అంతరాయాల నుంచి విభిన్న రంగాల పునర్నిర్మాణం నుంచి ప్రారంభించి అన్నింటా ఆర్థిక వ్యవస్థను అత్యున్నత వృద్ధి బాటలో నిలపడమే ప్రాధాన్యత.

కొద్ది నెలల క్రితం ప్రభుత్వం ప్రారంభించిన ఆత్మనిర్భర్ ప్రచారమే మొదటి అంకంగా ఆర్థిక వ్యవస్థకు చెందిన అన్ని ఇంజన్లను పునరుజ్జీవింపచేయడానికి, డిమాండును పెంచడానికి, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో ఉద్యోగాలను సాధారణ స్థితికి తెచ్చే చర్యలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఎమర్జెన్సీ రుణ హామీ పథకం అందించిన మద్దతుతో 45 లక్షల చిన్న వ్యాపారాలు కార్యకలాపాలను పునరుద్ధరించుకోవడం భారీ సంఖ్యలో వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత ఉద్యోగాలను కాపాడింది. ఈ పథకం కింద 80.93 లక్షల మందికి రూ. 2,05,563 కోట్లకు పైబడి రుణాలు మంజూరయ్యాయి.

ఈ మొత్తంలో రూ. 1,58,626 కోట్లు ఇప్పటికే బట్వాడా అయ్యాయి. కొత్త సంవత్సరం ఆవిష్కరించనున్న వాస్తవికతల నేపథ్యంలో పూర్తి ఆర్థిక రికవరీకి చేపడుతున్న చర్యలకు ఈ గణాంకాలు ఒక సంకేతం మాత్రమే. భారత భవిష్యత్ ఆర్థిక వృద్ధి అవకాశాలపై స్వతంత్ర కన్సల్టెన్సీల అంచనాలు ఈ వాస్తవికతలను ప్రతిబింబిస్తున్నాయి.

సవాళ్లు అధికంగానే ఉన్నప్పటికీ ఎంతటి సంక్లిష్ట పరిస్థితినైనా అవకాశంగా మలుచుకోగల నైపుణ్యం ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్నదన్న విషయం సర్వవిదితమే. కార్మిక, వ్యవసాయ రంగాల్లో సంస్కరణల ద్వారా ప్రపంచ యవనికపై తన ముద్ర వేసుకోగలిగింది.

నవభారత కార్మిక శక్తి, రైతన్నల జీవితాల్లో పరివర్తిత మార్పును తేవడమే ఈ సంస్కరణల లక్ష్యం. కొత్త కార్మిక చట్టాలు, సరళీకరించిన వ్యవసాయ మార్కెట్లు కష్టించి పని చేసే పారిశ్రామిక కార్మికులు, వ్యవసాయదారుల సుసంపన్నతను పెంచడానికి ఒక వేదికగా నిలుస్తాయి.

రైతన్నల చురుకైన భాగస్వామ్యం లేకపోతే వర్తమాన ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో వ్యవసాయ రంగం ఆరోగ్యవంతంగా 3.6 శాతం వృద్ధిని సాధించడం అసాధ్యం. అలాగే 2020 ఏప్రిల్-సెప్టెంబర్ నెలల మధ్య కాలంలో తీవ్ర తిరోగమనం సాధించిన భారత పారిశ్రామిక రంగం 2020 అక్టోబర్ లో 3.6 శాతం వృద్ధిని నమోదు చేయడం రాబోయే కాలంలో తయారీ రంగం రికవరీకి సంకేతం. ప్రభుత్వం ముందుచూపుతో తీసుకున్న విధానాల మద్దతుతో 2021లో ప్రస్తుత అపశకునాలను తెంచుకోనున్నఅధిక విలువ గల ప్రపంచ సరఫరాల వ్యవస్థలో చురుకైన భాగస్వామి అవుతుంది. 2020 ఏప్రిల్-సెప్టెంబర్ నెలల మధ్య కాలంలో సాధించిన 1774 కోట్ల డాలర్ల వాణిజ్య మిగులు, 22,186 కోట్ల డాలర్ల విలువ గల ఎగుమతులే భవిష్యత్తులోకి అడుగు పెట్టేందుకు బలమైన పునాదులవుతాయి. వివేకానందుడు చెప్పినట్టు "ఆశ, సానుకూల ఆదర్శాలే మన జీవితాలకు అద్భుతమైన ఉత్తేజిత శక్తులు. కొత్త సంవత్సరంలో అంతా మంచే జరుగుతుందని అందరం ఆశిద్దాం". ■

స్వచ్ఛ భారతం దిశగా అడుగు

2014 అక్టోబర్ 2వ తేదీన మహాత్మాగాంధీ జయంతి రోజున ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆ రోజు నుంచి గాంధీజీ అడుగుల్లో పయనిస్తూ ఆయన సూచించిన పరిశుభ్రత నియమాలు ఆచరిస్తూ స్వచ్ఛమైన జాతిగా మారేందుకు భారతదేశం ముందుకు అడుగులు వేస్తోంది. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో క్రమక్రమంగా ప్రజలు మద్దతు ఇవ్వడంతో అది ఒక ప్రజా ఉద్యమంగా మారింది. లక్ష్యాన్ని మించి ఇంటి, బహిరంగ మరుగుదొడ్లు భారత్ నిర్మించగలిగింది. పంచాయతీలన్నీ బహిరంగ మలమూత్ర విసర్జన రహితంగా మారాయి. మొత్తం 60 కోట్ల మంది పైగా ప్రజలకు మరుగుదొడ్ల వసతి కల్పించగలిగారు. ప్రజల వైఖరిలో కూడా విశేషమైన మార్పు ఏర్పడింది. ఈ రోజున జనావాస ప్రాంతాలను స్వచ్ఛంగా ఉంచే కార్యక్రమంలో అధికారులే కాదు, ప్రజలు కూడా భాగస్వాములవుతున్నారు.

కొత్త లక్ష్యాలతో ముందుకు

- ఇంతవరకు సాధించిన ఒడిఎఫ్ నిలిచేలా చేయడం, ఘన, వ్యర్థ వృధా నిర్వహణ (ఎస్.ఎల్.డబ్ల్యు.ఎం) స్వచ్ఛ భారత్ కార్యక్రమం (గ్రామీణ్) రెండో దశ లక్ష్యాలుగా ప్రారంభించారు. 2020-2021 నుంచి 2024-25 సంవత్సరాల మధ్య కాలంలో ఒక ఉద్యమ స్ఫూర్తితో రూ.1.40 లక్షల కోట్ల పెట్టుబడి అంచనాతో ఈ కార్యక్రమం అమలుపరుస్తున్నారు.
- 2019 సెప్టెంబర్ నుంచి గ్రామీణ ప్రాంతాల స్వచ్ఛతకు 10 సంవత్సరాల కార్యాచరణ ప్రణాళిక ప్రారంభించారు.
- గార్బేజ్ రహిత నగరాలకు ఒడిఎఫ్ +, ఒడిఎఫ్ ++, స్టార్ రేటింగ్ కోసం వార్షిక సర్వేల నిర్వహణ, స్వచ్ఛత నిర్వహణకు కృషి చేస్తున్నారు.
- 2021 జనవరి 4 నుంచి 31 వరకు స్వచ్ఛ సర్వేక్షణ్ నిర్వహిస్తారు.
- ఇప్పుడు 2900 నగరాల్లో 60,000 పైగా టాయ్ లెట్లను గూగుల్ మ్యాప్స్ లో గుర్తించగలుగుతున్నారు.

సాధిస్తున్న అంచనాలు

- 58,99.67 ఇళ్లలో మరుగుదొడ్లు నిర్మించడం స్వచ్ఛ భారత్ కార్యక్రమం (అర్బన్) లక్ష్యం. కాని లక్ష్యాన్ని మించి 62,28,372 మరుగుదొడ్లు నిర్మించి 106 శాతం వృద్ధిని నమోదు చేసింది.
- అదే విధంగా లక్ష్యాన్ని మించి బహిరంగ మరుగుదొడ్లు నిర్మించారు. 5,07,589 సామాజిక మరుగుదొడ్లు నిర్మించడం లక్ష్యం. ఇప్పటివరకు 117 శాతం వృద్ధితో 5,95,56 సామాజిక మరుగుదొడ్ల నిర్మాణం జరిగింది.
- 4372 నగరాలు, 8434 వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరిస్తున్నారు.
- స్వచ్ఛ భారత్ సర్వేక్షణ్ 2020 ప్రకారం గంగా నదీ పరీవాహక ప్రాంతం వెంబడి ఉన్న 4242 నగరాలు, 62 కంటోన్మెంట్ బోర్డులు, 97 పట్టణాలకు చెందిన 12 కోట్ల మందికి పైగా పౌరులు సర్వేలో పాల్గొన్నారు. ఇండోర్ ను వరుసగా నాలుగో ఏడాది భారతదేశంలోనే అత్యంత స్వచ్ఛమైన నగరంగా ప్రకటించారు.
- సామాజిక సంక్షేమ పథకాల సహాయంతో 5.5 లక్షలకు పైగా పారిశుధ్య కార్మికులు, 84,000 మంది చెత్త ఏరుకునే కార్మికులను ప్రధాన స్రవంతిలో భాగంగా చేశారు.
- దేశంలోని 77 శాతం పైగా వార్డుల్లో యంత్రాల సహాయంతో చెత్త వేరు చేసే పని నిర్వహిస్తున్నారు.
- 2014 అక్టోబర్ 2వ తేదీ నుంచి 2020 డిసెంబర్ 15వ తేదీ మధ్య కాలంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం (గ్రామీణ్) కింద 10,72,35,435 ఇళ్లలో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయింది.
- దేశవ్యాప్తంగా 706 జిల్లాల్లోని 6 లక్షలకు పైగా గ్రామాలు ఒడిఎఫ్ గ్రామాలుగా మారాయి.
- 2018 ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం 3 లక్షల మందికి పైగా ప్రజలను అతిసారం నుంచి కాపాడగలిగారు.
- 2019 యునిసెఫ్ నివేదిక ప్రకారం 2014 అక్టోబర్ నుంచి 2019 ఫిబ్రవరి నెలల మధ్య కాలంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం కింద 75.5 లక్షల పూర్తి కాల ఉద్యోగాలు కల్పించడం జరిగింది. ■

4,340
ఒడిఎఫ్ నగరాల్లో

1,319
ఒడిఎఫ్ +గా వర్గీకరణ

489
ఒడిఎఫ్ ++గా వర్గీకరణ

భారతదేశ చోదక శక్తి

“యువతరం కలలు, ఆకాంక్షలను నులిమివేయకూడదని నేనెప్పుడూ చెబుతూ ఉంటాను. యువతరంలో కొత్త ఆలోచనలు పొంగిపొరలుతూ ఉంటాయి. వారెప్పుడూ పాతకాలపు భారాన్ని మోసుకుంటూ ముందుకు నడిచేందుకు సిద్ధంగా ఉండరు. వారి మనసులెప్పుడూ తాజాగా ఉంటాయి. నవ శక్తి, సామర్థ్యం, చురుకుదనం, ఆశలు, ఆకాంక్షలు రేకెత్తుతూ ఉంటాయి. ఈ కారణంగానే యువతలో సవాళ్లు, సమస్యలను దీటుగా ఎదుర్కొనగల సమర్థత అధికంగా ఉంటుంది.”

- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

భారతదేశం 80 కోట్ల మంది యువ జనాభా కలిగిన యువదేశం. భారత జనాభాలో 65 శాతం మంది 35 సంవత్సరాల లోపు వయస్కులే. భారతదేశ ప్రధాన శక్తిలో యువత కూడా ఒకటి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన మాటల ద్వారా నైపుణ్యాలు అలవరచుకోవడం, నైపుణ్యాలు నవీకరించుకోవడం, కొత్త నైపుణ్యాలు సాధించడం గురించి నిరంతరం యువతరానికి గుర్తు చేయడం లేదా స్ఫూర్తిని నింపడం ద్వారా భారతదేశ వృద్ధికి వారే మూలస్తంభం అనే విశ్వాసం ఎప్పుడూ ప్రకటిస్తూ ఉంటారు.

దేశ యువత శక్తి సామర్థ్యాల గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తరచు ప్రస్తావిస్తూ ఉంటారు. నేటి యువత అవసరాలు తీర్చడం లక్ష్యంగా ప్రభుత్వం అధిక సంఖ్యలో పథకాలు రూపొందించింది. యువతే జాతి చోదక శక్తి అన్నదే డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్కిల్ ఇండియా వంటి పథకాలన్నింటి వెనుక ప్రభుత్వానికి గల ఉద్దేశం. న్యూఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం క్యాంపస్ లో 2020 నవంబర్ లో స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ ప్రపంచంలో ఎక్కడకు వెళ్లినా భారతదేశ బ్రాండ్ ప్రచారకర్తలు (అంబాసిడర్లు)

29 సంవత్సరాల సగటు వయసుతో భారతదేశం అత్యంత యువదేశం.

దేశానికి 29 సంవత్సరాల సగటు వయసు గల యువతే పెద్ద శక్తి. ఈ యువశక్తితోనే భారతదేశ వృద్ధి రేటు 2 శాతం మేరకు పెరిగే ఆస్కారం ఉంది.

భారతదేశం వయసెంత

50 శాతం లేదా అంత కన్నా ఎక్కువ జనాభా 25 సంవత్సరాల లోపు వయసు వారే.

65 శాతం లేదా అంత కన్నా ఎక్కువ జనాభా 35 సంవత్సరాల లోపు వయసు వారే.



62 శాతం జనాభా 15 నుంచి 59 సంవత్సరాల వయోశ్రేణిలో (కార్మిక శక్తి) ఉన్న వారే.

యువత కోసం కొత్త వైఖరి

- మంచి విద్య అందించడం నుంచి యువతకు ఉజ్వల భవిష్యత్తు కల్పించడం వరకు బహుళ అవకాశాలు అందుబాటులో ఉంచే వివిధ పథకాలను ప్రభుత్వం తీసుకొచ్చింది.
- దేశంలో స్టార్టప్ సంస్కృతికి కీలక శక్తిగా నిలిచేందుకు స్టార్టప్ ఇండియా పథకం ప్రారంభించారు. ఇది దేశంలో ఇన్నోవేషన్, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ విభాగాల్లో శక్తివంతమైన, సమ్మిళిత వ్యవస్థ నిర్మాణానికి సహాయకారి అయింది.
- భారత యువతలో విశ్వాసం, నమ్మకం, సత్ప్రవర్తన అలవరిచేందుకు కొత్త విద్యా విధానం (ఎన్ఇపి) రూపొందించింది. నిరుపేదలు కూడా తమ అవసరాలు, తమ సౌకర్యాలకు అనుగుణంగా మెరుగైన విద్య పొందే హక్కును ఆ విధానం హామీగా ప్రసాదించింది.
- సాధారణ వర్గీకరణలోకి వచ్చే పేద యువతకు కూడా సహాయపడేందుకు విద్య, ప్రభుత్వ సర్వీసుల్లో ఆర్థికంగా బలహీన వర్గాలకు కూడా 10 శాతం రిజర్వేషన్ కల్పించారు.
- నైపుణ్య శిక్షణలో విభిన్న రంగాలు, రాష్ట్రాలు చేస్తున్నకృషిని సంఘటితం చేయడం కోసం స్కిల్ ఇండియా కార్యక్రమం ప్రభుత్వం ప్రారంభించింది. 2022 నాటికి కనీసం 40 కోట్ల మంది పైగా యువతను సుశిక్షితులను చేయగల విధంగా సంస్థాగత సామర్థ్యాలు విస్తరించడం ఈ కార్యక్రమం లక్ష్యం. అలాగే స్కిల్ ఇండియా విజన్ సాధనకు నైపుణ్య చర్యలను మరింతగా సమన్వయపరచడమే కాకుండా వేగం, ప్రమాణాలతో కూడిన నైపుణ్యాలు సాధించేందుకు విభిన్న రంగాల్లో వేగవంతమైన నిర్ణయాలకు పట్టం కట్టారు.
- దేశవ్యాప్తంగా శక్తివంతమైన సంస్థాగత వ్యవస్థను నిర్మించడం, ప్రతీ ఏటా కోటి మంది యువతకు నైపుణ్య శిక్షణ లక్ష్యంగా 2015 జూలైలో నేషనల్ స్కిల్ డెవలప్ మెంట్ మిషన్ (ఎన్ఎస్ డిఎం) ప్రారంభించారు. 2019-20 సంవత్సరానికి ఈ పథకానికి రూ.1749.22 కోట్లు కేటాయించారు.
- యువతను కెరీర్ చేపట్టేందుకు సంసిద్ధులుగా చేయడం కోసం యువ పేరుతో బహుళ భాగస్వామ్య వేదిక ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ వేదిక ద్వారా యువతలో ఎంటర్ ప్రెన్యూరల్ ఆలోచనా ధోరణులు సుస్థాపితం చేసేందుకు ఇప్పటికే విజయబావుటా ఎగురవేసిన ఎంటర్ ప్రెన్యూర్లు, నిపుణులతో యువతకు ఎంటర్ ప్రెన్యూర్ షిప్ పై క్లాసులు (ఆన్ లైన్, ఆఫ్ లైన్) నిర్వహిస్తున్నారు.
- ఉద్యోగ ఆఫర్ల కోసం నేషనల్ కెరీర్ సర్వీస్ (ఎన్ సిఎస్) ప్రారంభించారు. 2020 డిసెంబర్ నాటికి ఈ పోర్టల్ లో 1,02,74,899 మంది యాక్టివ్ ఉద్యోగార్థులున్నారు. 2020 డిసెంబర్ వరకు మొత్తం 81,158 యాజమాన్యాలకు 71,024 ఖాళీల భర్తీ అవకాశం అందుబాటులోకి తెచ్చారు.
- పెట్టుబడి అవకాశాల కల్పన, ఇన్నోవేషన్ కు ప్రోత్సాహం, నైపుణ్యాభివృద్ధి పెంపు, మేథోసంపత్తి హక్కులకు రక్షణ, ఉత్తమ శ్రేణి తయారీ మౌలిక వసతుల కల్పన ఆలంబనగా మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం ప్రారంభించారు.

ముందున్న ప్రయాణం

- మంచి విద్య నుంచి ఆదాయ అవకాశాల మెరుగుదల వరకు అన్నింటిలోనూ యువత సంక్షేమానికే ప్రభుత్వం కట్టుబడింది. యువతకు మెరుగైన ఆరోగ్యం, పోషకాహారం అందించడానికి అవసరమైన వనరులు అందిస్తోంది.
- దేశంలో క్రీడా ప్రతిభను అన్వేషించేందుకు ప్రభుత్వం ఒక్కో జోన్ కు ఒకటి వంతున -ఉత్తరం, దక్షిణం, తూర్పు, పశ్చిమం, ఈశాన్యం- ఐదు జోనల్ కమిటీలు ఏర్పాటు చేసింది. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఖేలో ఇండియా పథకం కింద ఈ కమిటీలు ఏర్పాటయ్యాయి.
- వ్యవసాయ రంగం సహా వివిధ సాంప్రదాయిక రంగాల్లో పలు సంస్కరణలు తెచ్చింది. పెరిగిన అవకాశాలతో ఇప్పుడు యువత ఈ రంగాల్లో పని చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నారు.
- ఆర్థిక స్వాతంత్ర్యం కలిగిన ప్రపంచ కార్మిక శక్తిగా గ్రామీణ యువతను తీర్చి దిద్దడం కోసం దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం ప్రభుత్వం ప్రారంభించింది. ఈ కార్యక్రమం కింద 2022 నాటికి 28,22,677 మంది యువతకు శిక్షణ ఇవ్వాలన్నది లక్ష్యం. 2020 డిసెంబర్ 9వ తేదీ నాటికి 10,80,900 మందికి శిక్షణ ఇవ్వగా 6,28,124 మందికి ఉద్యోగాలు లభించాయి.
- ప్రధానమంత్రి ఉపాధికల్పన కార్యక్రమం (పిఎంఇజిపి) కింద తయారీ రంగంలో రూ.10 లక్షలకు పైబడిన, వ్యాపార లేదా సేవల రంగంలో రూ.5 లక్షలకు పైబడిన విలువ గల ప్రాజెక్టులు చేపట్టేందుకు 18 సంవత్సరాల వయస్సు పైబడిన, 8వ తరగతిలో ఉత్తీర్ణత పొందిన వారికి అవకాశం లభిస్తోంది.
- ప్రధానమంత్రి ముద్రా యోజన (పిఎంఎంవై) స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తోంది. ఈ పథకం కింద సూక్ష్మ/ చిన్నతరహా పరిశ్రమలు, వ్యక్తులకు వ్యాపారాలు ఏర్పాటు చేసుకునేందుకు, విస్తరించేందుకు రూ.10 లక్షల వరకు హామీ రహిత రుణాలు అందిస్తున్నారు.

50,000

స్టార్టప్ ల విభాగంలో భారతదేశం ప్రపంచంలో మూడో ర్యాంకులో నిలిచింది.

प्रधानमंत्री mudra योजना **₹10,00,000**

ముద్ర స్కీమ్ కింద 26 కోట్లకు పైగా కొత్త రుణాలు మంజూరయ్యాయి.

యువత కలలు సాకారం చేయడానికి మార్గం సుగమం చేయడం ఒక్కటే కాదు, స్టార్టప్ లకు ప్రభుత్వం చేయూత కూడా అందిస్తోంది.

భారత ఆర్థిక వ్యవస్థ పర్యవేక్షణ కేంద్రం లేదా సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సిఎంఐఇ) అంచనా ప్రకారం భారతదేశంలో స్వయం ఉపాధి పొందిన యువత సంఖ్య 25 లక్షల మేరకు పెరిగింది. స్వయం సమృద్ధి సాధించిన యువత సంఖ్య 5.30 కోట్ల (2016) నుంచి 2019 నాటికి 5.60 కోట్లకు పెరిగింది.

యువతేనని ప్రధానమంత్రి ఉద్ఘాటించారు. భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలకు మన యువత ప్రాతినిధ్యం వహిస్తారు. అందుకే వేలాది సంవత్సరాల భారతదేశ గుర్తింపు గురించి గర్వంగా భావించడమే కాదు, 21వ శతాబ్దికి భారతదేశ కొత్త గుర్తింపునకు కూడా మీరే ఆలంబనగా ఉండాలని నేను ఆకాంక్షిస్తూ ఉంటాను. గతంలో మనం ప్రపంచానికి ఏం ఇచ్చాం అనేది గుర్తు చేసుకుని, చెబుతూ ఉంటే మనలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఆ ఆత్మవిశ్వాసం పునాదిగానే మనం భవిష్యత్తు కోసం కృషి చేయాలి. 21వ శతాబ్దిలో భారతదేశం ప్రపంచానికి అందించే వాటా కొత్తగా ఉండేలా చూడడం మనందరి ఉమ్మడి బాధ్యత అని ఆయన అన్నారు. ■

మహిళా భద్రత నుంచి స్వయం సమృద్ధికి

మహిళల వృద్ధి ద్వారానే ఏ సమాజం, దేశం అభివృద్ధి అయినా సాధ్యం. భారతదేశ మహిళలు ఇప్పుడు ఇంటి పనుల పాత్ర నుంచి బయటపడి సరిహద్దుల రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అత్యాధునిక రఫేల్ యుద్ధ విమానాలు నడపడంతో పాటు అంతరిక్ష కార్యక్రమాల్లో కూడా భాగస్వాములవుతున్నారు. మహిళలకు సహాయకారిగా ఉంటే నిర్ణయాలు తీసుకుంటూ ప్రభుత్వం వారి భద్రత, సంక్షేమం, సాధికారత కోసం అవిశ్రాంతంగా కృషిచేస్తోంది.

- భద్రతకు భరోసా ఇస్తూ ప్రవాస భారతీయుల (ఎన్ఆర్ఐ) వివాహ రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేసింది.
- జన్ ధన్ యోజన ద్వారా 22 కోట్ల మంది మహిళలకు బ్యాంకు ఖాతాలు ప్రారంభించారు.
- జన్ ఔషధి కేంద్రాల ద్వారా ఒక్కోటి రూపాయి ధరకే 7 కోట్లకు పైగా శానిటరీ నాప్ కిన్లు అందించారు.

ఫాస్ట్ ట్రాక్ కోర్టులు

- మహిళలపై నేరాలకు పాల్పడే వారిని గుర్తించేందుకు జాతీయ డేటాబేస్ ఏర్పాటు చేశారు. అలాంటి కేసులు విచారించేందుకు దేశంలో సుమారు 1000 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేశారు.

మహిళలకు నవోదయం

- 2014 నుంచి మహిళా సాధికారత కోసం పలు కొత్త చట్టాలు ప్రవేశపెట్టారు.
- బాలికల రక్షణ కోసం క్రిమినల్ లా (సవరణ) బిల్లును ఆమోదించారు. 12 సంవత్సరాల లోపు వయసు గల బాలికపై అత్యాచారానికి ఈ చట్టం కింద మరణదండన విధించవచ్చు. ఈ చట్టం అమలులోకి వచ్చిన కేవలం మూడు రోజుల వ్యవధిలోనే మధ్యప్రదేశ్ లోని దటియా జిల్లాకు చెందిన ఒక వ్యక్తికి మరణదండన విధించారు.
- ట్రిపుల్ తలాక్ పేరిట అప్పటికప్పుడు విడాకులు ప్రకటించడాన్ని క్రిమినల్ నేరంగా ప్రకటించారు. హజ్ యాత్రికుల నిబంధనల నుంచి మహిళాయాత్రికులతో బంధువైన ఒక మగవాడు ఉండి తీరాలన్న నిబంధన తొలగించారు.
- ప్రతీ పోలీసు స్టేషన్ లోనూ ఒక మహిళా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. 600కి పైగా వన్ స్టాప్ సెంటర్లు కూడా ఏర్పాటయ్యాయి.
- మహిళలపై సైబర్ నేరాలు అరికట్టడం కోసం ఒక పోర్టల్ ప్రారంభించారు. ప్రతీ ఒక్క టాక్సీకి జిపిఎస్ వ్యవస్థ, పానిక్ బటన్ ఉండడం నిర్బంధం చేశారు.
- మహిళలు నైట్ షిఫ్ట్ ల్లో పని చేయడాన్ని కూడా అనుమతించారు. సాయుధ దళాల్లో మహిళల కోసం ఒక శాశ్వత కమిషన్ ఏర్పాటు చేశారు.
- విభిన్న స్వయం సహాయక బృందాల్లో 6.60 కోట్ల మందికి పైగా మహిళలను సభ్యులుగా చేర్చారు.
- ప్రధానమంత్రి మాతృ వందన యోజన కింద గర్భిణీ మహిళలకు, తొలి బిడ్డ గల బాలింతలకు రూ.5000 నగదు ప్రోత్సాహం అందిస్తున్నారు. ఇప్పటి వరకు 1.20 కోట్ల మంది మహిళలకు ఆ సొమ్ము అందించారు.
- ఇంద్రధనుష్ కార్యక్రమం కింద 90 లక్షల మంది గర్భిణులకు ఇమ్యునైజేషన్ చేశారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం కింద ప్రతీ ఒక్క ఇంటికీ మరుగుదొడ్డి నిర్మిస్తున్నారు.

కొత్త ఆశ

- మహిళా పోర్టల్ కోసం జాతీయ రిపోజిటరీని (ఎన్ఏఆర్ఐ) ప్రభుత్వం ప్రారంభించింది. అందులో 350కి పైగా ప్రభుత్వ స్కీమ్ ల వివరాలు పొందుపరిచారు.
- తగ్గుతున్న బాలల లింగనిష్పత్తి సమస్యను పరిష్కరించడానికి బేటీ బచావో, బేటీ పఢావో కార్యక్రమం ప్రారంభించారు. 104 జిల్లాల్లో పరిస్థితి మెరుగుపడుతున్న ధోరణులు కూడా కనిపించాయి.
- మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన మాతృత్వ సెలవుల సంఖ్య 12 వారాల నుంచి 26 వారాలకు పెంచారు.
- సుకన్య సమృద్ధి యోజన స్కీమ్ కింద 0-10 సంవత్సరాల కాలపరిమితి గల పొదుపు ఖాతాలపై కేంద్రం 8.1 శాతం వార్షిక వడ్డీరేటు అందిస్తోంది. ■

మహిళల ఆరోగ్యం కోసం పొగ లేని వంట గదులు

ఆరోగ్యమే మహాభాగ్యం! ఉజ్వల పథకం సహాయంతో ప్రభుత్వం మహిళలు, పర్యావరణ ఆరోగ్యాన్ని కాపాడుతూ అతి పెద్ద సంపద సృష్టికి దోహదపడింది. ఈ పథకం కింద బిపిఎల్ కుటుంబాలకు ఉచితంగా ఎల్ పిజి కనెక్షన్లు అందించారు. ఇప్పటివరకు ఈ పథకం కింద 8 కోట్ల ఇళ్లకు ఉచిత ఎల్ పిజి కనెక్షన్లు అందించారు. దేశంలోని 98 శాతం వంటగదుల కవరేజ్ పూర్తయింది.

Over 100 women beneficiaries of Pradhan Mantri Ujjwala Yojana met Prime Minister Narendra Modi and shared how free LPG connections changed their lives for the better. Pic Source: http://ddnews.gov.in

సాకారం అవుతున్న కలలు

- 2016 మే 1వ తేదీన ప్రధానమంత్రి ఉజ్వల యోజన (పిఎంయువై) ప్రారంభించారు. 2019 సెప్టెంబర్ 7వ తేదీ నాటికి 8 కోట్ల కొత్త ఎల్ పిజి కనెక్షన్ల లక్ష్యం సాధించారు.
- ప్రస్తుతం దేశంలోని వంటగదుల్లో 98 శాతం ఎల్.పి.జి సిలిండర్లు ఉపయోగిస్తున్నారు. ఐదు సంవత్సరాల క్రితం ఎల్ పిజి సిలిండర్లున్న వంట గదుల సంఖ్య 55 శాతమే, అంటే 42 శాతం పెరిగాయన్న మాట.
- ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ ప్యాకేజి (పిఎంజికెపి) కింద పిఎంయువై లబ్ధిదారులకు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు (ఒఎంసిలు) 1306.87 లక్షల ఎల్ పిజి రీఫిల్స్ అందించాయి.
- 2016-17 సంవత్సరంలో 155.7 లక్షల కనెక్షన్లు ఉచితంగా ఇచ్చారు. 2018-19లో 362.9 లక్షల ఎల్ పిజి కనెక్షన్లు, 2019-20లో 82.64 లక్షల కనెక్షన్లు అందించారు.

మెరుగైన భవిష్యత్తుకు కొత్త ఆశ

- ఇప్పుడు ప్రభుత్వం ఉచిత ఎల్ పిజి గ్యాస్ కరెక్షన్ల సంఖ్య 8 కోట్ల నుంచి 10 కోట్లకు పెంచింది. అందుకోసం ఉజ్వల కేటాయింపులు కూడా మారుస్తున్నారు. దేశంలోని మొత్తం 28 కోట్ల కుటుంబాలకూ ఎల్.పి.జి కనెక్షన్లు అందించడం ప్రభుత్వ లక్ష్యం.
- ఈ పథకం కింద 2020 ఏప్రిల్-జూన్ నెలల మధ్య కాలంలో ఉజ్వల లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో రూ. 9709.86 కోట్లు బదిలీ చేశారు.
- ప్రపంచంలోనిన భారీ స్వచ్ఛ ఇంధన కార్యక్రమాల్లో ఇదొకటి.
- పేద కుటుంబాలుకు పైప్ ల ద్వారా సహజ వాయువు (పి.ఎన్.జి), ఎల్.పి.జి సరఫరాకు కూడా చర్యలు తీసుకున్నారు.
- వంట గదుల్లో కలప ఉపయోగించడం గంటకు 400 సిగరెట్లు కాల్చడంతో సమానమని నిపుణులు చెబుతూ ఉంటారు. ■

11.97 లక్షల పిఎంయువై సిలిండర్ల బుకింగ్ జరగ్గా 2020 ఏప్రిల్-జూన్ నెలల మధ్య కాలంలో వాటి డెలివరీ కూడా పూర్తయింది.

భద్రమైన, వేగవంతమైన సేవలు

నవభారత ఆకాంక్షలు, అంచనాలకు అనుగుణంగా స్వయంసమృద్ధి దిశగా భారతీయ రైల్వేలు తమను తాము మలుచు కుంటున్నాయి. గత ఆరేళ్లలో మెరుగైన భద్రతను, మరింత పరిశుభ్రతను అందించాయి. సమయపాలనలోను, ప్రయాణించిన దూరంలోను మరింత మెరుగుదల కనబడింది. ఒకమోస్తరు అతివేగపు రైళ్ల నెట్ వర్క్ ను అభివృద్ధి చేస్తున్నారు. భారతీయ రైల్వేలలో వస్తున్న మార్పుకు నిదర్శనం వందే భారత్. సౌకర్యం అందని ప్రాంతాలకు కూడా చేరుకుంటూ 100 శాతం రైలు మార్గాల విద్యుదీకరణకు కృషిచేస్తూ, కర్బన ఉద్గారాలను సున్నా శాతానికి తేవటం వచ్చే కొద్ది సంవత్సరాలలో ప్రభుత్వ లక్ష్యాలు.

నవోదయం

- రైల్వేలు 2020 నాటికి 18,065 కిలోమీటర్ల రైలుమార్గపు విద్యుదీకరణ పూర్తి చేసుకున్నాయి. ఇది 2009-12 మధ్య ఐదేళ్లతో పోల్చుకుంటే 2014-20 నాటికి 371% పెరుగుదల
- రైల్వేలు మానవ వనరుల నిర్వహణ వ్యవస్థను పూర్తిగా డిజిటైజ్ చేశాయి. 2019 ఏప్రిల్-2020 జూన్ మధ్య రైలు ప్రమాదాల్లో ప్రాణనష్టం జరగలేదు. ఇలాంటి సాధన1853 ఇదే మొదటిసారి.
- కాపలా ఉన్న లెవెల్ క్రాసింగ్ లను 2018-19లో 631 తొలగించగా, 2019-20 లో తొలగించినవి 1274.
- 2018-19లో 4,265 ట్రాక్ కిలోమీటర్ల మేర పట్టాలు మార్చగా 2019-20 లో అత్యధికంగా 5181 కిలోమీటర్లు మార్చారు. 505 జతల రైళ్ళను విద్యుదీకరించగా సుమారు 7 కోట్ల లీటర్ల డీజిల్, రూ.450 కోట్ల సొమ్ము ఆదా అయ్యాయి.
- కాలుష్య రహిత కార్యకలాపాలలో భాగంగా భారతీయ రైల్వేలలోని 69,000 కోచ్ లలో 2,44,000 కు పైగా బయో టాయిలెట్లు నిర్మించారు.

నవ కాంక్షలు

- ఢిల్లీ-వారణాసి హైస్పీడ్ రైల్ కారిడార్ కోసం ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీ బాధ్యతను నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ కు అప్పగించారు.
- క్షేత్రస్థాయి సర్వే జరపటం కోసం ఈ సంస్థ హెలికాప్టర్ కు బిగించిన లేజర్ పరికరాలతో లైట్ డిటెక్షన్ అండ్ రేంజింగ్ సర్వే టెక్నిక్ ను వాడుకుంటుంది.
- మొత్తం 28,143 కిలోమీటర్ల బ్రాడ్ గేజ్ ను 2023 నాటికి విద్యుదీకరించాలని రైల్వేలు నిర్ణయించాయి. 2020 నవంబర్ నాటికి 66% పని పూర్తయింది.
- రైల్వే మంత్రిత్వశాఖ కింద డీమ్డ్ యూనివర్సిటీ గా వడోదర లో ఉన్న నేషనల్ రైల్ అండ్ ట్రాన్స్ పోర్ట్ ఇన్ స్టిట్యూట్ 2020-21 విద్యా సంవత్సరం నుంచి 7 కొత్త కోర్సులు ప్రారంభిస్తోంది.
- బ్రిటన్ లోని బర్మింగ్ హామ్ యూనివర్శిటీ సహకారంతో ఇది సిస్టమ్స్ ఇంజనీరింగ్ లో ఎమ్మెస్సీ కోర్సు అందిస్తోంది.
- 2030 నాటికి సున్నా కర్బన ఉద్గారాలు రైల్వేల లక్ష్యం వాగన్ల ఆచూకీ కనిపెట్టేలా ఆర్ ఎఫ్ ఐడి టాగ్స్ వేస్తున్నారు.
- రైల్వే శాఖ కొత్తగా ఏర్పడిన 1.4 లక్షల ఉద్యోగాలు భర్తీచేయనున్నట్టు ప్రకటించాయి. ■

గ్రామాల్లో ఇంటింటికీ నీటి కుళాయి

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా, ఇంటింటికీ కనీస అవసరమైన త్రాగు నీరు పైపుల ద్వారా అందటం లేదు. ఈ ప్రాథమిక అవసరం కోసం మైళ్ళకొద్దీ నడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. కానీ, 2014 తరువాత గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఈ కనీస అవసరం తీర్చటానికి అత్యధిక ప్రాధాన్యమిచ్చి తద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచటానికి ప్రభుత్వం పూనుకుంది.

ప్రధాని నరేంద్రమోదీ 2019 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటనుంచి జాతినుద్దేశించి ప్రసంగిస్తూ, జల్ జీవన్ మిషన్ ను ప్రకటించారు. రోజుకు 88,000 చొప్పున కుళాయిలు ఏర్పాటు చేయటం ప్రభుత్వ లక్ష్యం కాగా, ప్రస్తుతం లక్ష చొప్పున ఏర్పాటు చేస్తున్నారు. అన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు 100 రోజుల్లోగా నీటి సరఫరా చేయటానికి ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటోంది.

కలలు నేరవేరుస్తూ

- జల్ జీవన్ మిషన్ లక్ష్యం19 కోట్ల ఇళ్లకు కుళాయిలివ్వటం
- 2020 డిసెంబర్ కల్లా 6 కోట్ల కుటుంబాలకు పైపుల ద్వారా నీళ్ళందించారు.
- ప్రతి ఇంటికీ నీరందించిన మొదటి రాష్ట్రం గోవా కాగా, శ్రీనగర్, జమ్మూ-కశ్మీర్ లోని గందెర్బాల్ జిల్లా కూడా గోవా సరసన చేరాయి.
- నిర్ణీత కాలంలో16 కోట్ల కనెక్షన్లు పూర్తి చేయాల్సి ఉంది. అంటే ఏటా 3.2 కోట్ల ఇళ్లకు నీళ్ళు అందాలి. ఆ లెక్కన రోజుకు 88,000 ఇళ్ళు పూర్తిచేయాలి.
- కరోనా సంక్షోభ సమయంలోనూ 45 రోజుల్లో 45 లక్షల కుళాయి కనెక్షన్ల చొప్పున రోజుకు లక్ష కనెక్షన్లు ఇస్తున్నారు.
- పారదర్శకత సాధించే క్రమంలోప్రతి ఆస్తినీ జియో టాగ్ తోను, ప్రతి కుళాయి కనెక్షన్ నీ ఆధార్ తో అనుసంధానం చేస్తున్నారు.

కొత్త ఆకాంక్షలు నెరవేరుస్తూ

- ప్రతి గ్రామీణ నివాసానికీ 2024 నాటికల్లా కుళాయి కనెక్షన్ తో నీరందించటం ఈ మిషన్ లక్ష్యం.
- 2022 నాటికల్లా పంజాబ్, హర్యానా, జమ్మూకాశ్మీర్, లద్దాఖ్, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్, మేఘాలయ, ఉత్తర ప్రదేశ్, సిక్కిం ఈ మిషన్ ను పూర్తిచేయబోతున్నాయి.
- అరుణాచల్ ప్రదేశ్, కర్నాటక, కేరళ, మధ్యప్రదేశ్, మణిపూర్, మిజోరం, నాగాలాండ్, త్రిపుర, చత్తీస్ గఢ్ 2023 ను లక్ష్యంగా పెట్టుకున్నాయి.
- 2024కల్లా అస్సాం, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్ లో ప్రతి ఇంటికీ కుళాయిలతో నీళ్ళిస్తారు.
- ఈ పథకానికి గరీబ్ కల్యాణ్ రోజ్ గార్ అభియాన్ ను కూడా అనుసంధానం చేశారు. ఆరు రాష్ట్రాల్లోని 25 వేల గ్రామాల్లో వలస కార్మికులకు ఇందులో ఉపాధి కల్పిస్తున్నారు. ■

వ్యవసాయ ఉత్పత్తులకు ఇప్పుడు రైతులే అసలైన యజమానులు

రైతులకు కానుకలు

- ఇప్పటిదాకా 22.39 కోట్ల భూసార ఆరోగ్య కార్డులు ఇచ్చి రైతులు సరైన పంట ఎంచుకునే అవకాశం కల్పిస్తున్నారు.
- ఎరువుల ధర తగ్గించారు. ఎరువులకోసం ప్రత్యక్ష నగదు బదలీకింద సబ్సిడీ ఇస్తున్నారు. ఉద్యానవన పంటలకు 9 లక్షల మంది రైతులకు శిక్షణ ఇచ్చారు. తక్కువ వడ్డీకి అప్పులిచ్చారు.
- నీటిపారుదల సౌకర్యం కల్పించటంతోబాటు పంటల గురించి రైతులకు ఫోన్, మెసేజ్ ద్వారా సలహాలు ఇస్తున్నారు.
- ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన వలన అతి తక్కువ ధరకే పంట బీమా అందుబాటులోకి వచ్చింది. పంట నష్టాన్ని పూడ్చటానికి ఇది ఉపయోగపడింది.

కిసాన్ సమ్మాన్ నిధి కింద ఏటా Rs 6,000 రైతు ఖాతాలోకి వస్తుంది.	ఇప్పటిదాకా రైతులకు రూ.94,000 కోట్లు ఇచ్చారు

- వ్యవసాయోత్పత్తుల అంతర్రాష్ట్ర వర్తకం కోసం జాతీయ వ్యవసాయ మార్కెట్ ఈ-నామ్ ప్రారంభించారు.
- సూక్ష్మ నీటిపారుదల సౌకర్యాలు కల్పించారు. దీనివలన నీటిపారుదల వ్యయం 50% తగ్గింది. ఎరువుల అవసరం కూడా 42% తగ్గింది.

సాకారమవుతున్న కలలు

- రైతులకు మెరుగైన ఆదాయం కల్పించటానికి, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచటానికి ప్రభుత్వం వ్యవసాయ రంగంలో స్టార్టప్స్ ను ప్రోత్సహిస్తోంది. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో 346 స్టార్టప్స్ ప్రారంభ మయ్యాయి. ఇవి నవకల్పనలకు దోహదంచేస్తాయి.
- వ్యవసాయ సంబంధమైన మౌలిక వసతులను మెరుగు పరచటానికి 2020 ఆగస్టులో రూ. లక్ష కోట్లతో వ్యవసాయ మౌలికవసతుల నిధి ఏర్పాటు చేశారు. గిడ్డంగులు, రవాణా వ్యవస్థ, శుద్ధి, పాకేజింగ్ లాంటివి ఈ నిధితో కల్పిస్తున్నారు.
- కరోనా సంక్షోభంలో అన్ని రంగాల్లో మాంద్యం ఉన్నా, వ్యవసాయ రంగంలో రికార్డు ఉత్పత్తి జరిగింది.మొదటి రెండు త్రైమాసికాల్లో 3.4% ఎదుగుదల నమోదైంది. మిగిలిన రెండు త్రైమాసికాల్లో ఇంకా మెరుగుపడుతుందని అంచనా వేస్తున్నారు.

10 సంవత్సరాలలో కిసాన్ సమ్మాన్ నిధి	రూ.7 లక్షల కోట్లు రైతులకు పంపిణీ చేస్తారు
	ఇప్పటిదాకా రైతులకిచ్చింది రూ. 94,000 కోట్లు

- ఈ ఏడాది మౌలిక వసతులలో చాలా మెరుగుదల ఉంటుంది. ఈ వేగం వలన 2022 నాటికి ప్రభుత్వ వాగ్దానానికి తగ్గట్టు రైతుల ఆదాయం రెట్టింపవుతుంది. ■

విద్యుత్ రంగంలో ప్రపంచ శక్తి గా ఎదుగుతున్న భారత్

ఒకదేశం, ఒక గ్రిడ్, ఒక ఫ్రీక్వెన్సీ' లక్ష్యం దిశలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ 2019లో తన బడ్జెట్ ప్రసంగలో 'ఒక దేశం, ఒక గ్రిడ్ ' ని ప్రతిపాదించారు. ప్రస్తుతం దేశం ఐదు గ్రిడ్లుగా విభజించబడి ఉంది. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లెక్క ప్రకారం 12వ పంచవర్ష ప్రణాళిక ముగిసేటప్పటికి దేశంలోని ప్రాంతాల మధ్య ట్రాన్స్ మిషన్ సామర్థ్యం సుమరు 75,050 మెగావాట్లు ఉంటుంది. 13 వ ప్రణాళికాంతానికి అది 1,18,059 మెగావాట్లకు చేరుతుందని అంచనా. ప్రాంతీయ గ్రిడ్లను అనుసంధానం చేయటం వల్ల పరిమిత వనరుల వాడకాన్ని తగినంత స్థాయిలో ఉంచవచ్చు. వనరుల ప్రాంతాల నుంచి వాడకం ప్రాంతాలకు విద్యుత్ బదలాయింపు ఉంటుంది. పునరుత్పాదక ఇంధనంపై దృష్టిపెట్టి ప్రధాని నరేంద్రమోదీ చెప్పిన ఒక సూర్యుడు, ఒక ప్రపంచం, ఒక గ్రిడ్ నినాదంతో 36% పునరుత్పాదక ఇంధనం వాటా ఉన్న భారత్, ప్రపంచ విద్యుత్ శక్తిగా ఎదగవచ్చు.

- ప్రధాన మంత్రి కిసాన్ ఊర్జా సురక్ష ఏవం ఉత్థాన్ మహాభియాన్ (పిఎం కుసుమ్) తో గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరా సాధ్యమవుతుంది. 2022 నాటికి 25,750 మెగావాట్ల సౌరవిద్యుత్ లక్ష్యంగా పెట్టుకుంది.

- పునరుత్పాదక విద్యుత్ లో భారత్ 4వ స్థానంలో ఉంటూ వేగంగా పెరుగుతోంది. భారత్ సామర్థ్యం 136 గిగా వాట్లు కాగా మొత్తం సామర్థ్యంలో ఇది 36%

- దేశంలోని అన్ని నీటిపారుదల పంపుల్లో సౌర విద్యుత్ వాడితే పొదుపుతోబాటు 28,000 మెగావాట్లు అదనంగా ఉత్పత్తి చేసినట్టే.

- కుసుమ్ రెండో దశలో రైతులు పొలం లోనో, గట్లమీదనో సోలార్ పానెల్స్ పెట్టు కోవాలని ప్రభుత్వం సూచిస్తోంది. ఈ పథకం కింద రైతుల బంజరు భూముల్లో 10,000 మెగావాట్ల సోలార్ పానెల్స్ నెలకొల్పుతారు

విద్యుత్ భద్రతకు సరికొత్త నవోదయం

- 2014 నుంచి 7,600 బిలియన్ యూనిట్లకు పైగా విద్యుదుత్పత్తి జరిగింది. నూరుశాతం గ్రామీణ విద్యుదీకరణ పూర్తయింది.
- ఉజాలా పథకం కింద 199 కోట్ల ఎల్ ఇ డి బల్బుల పంపిణీ జరిగింది. వాటి సేకరణ ధర 87% తగ్గింది. వాటి వాడకంతో ఏటా 24 వేలకోట్ల ఆదా.
- సౌభాగ్య పథకం కింద 2.5 కోట్ల ఇళ్ళు విద్యుత్ సౌకర్యం పొందాయి. విద్యుత్ అందుబాటులో భారత రాంకు 137 నుంచి 22 కు పెరిగింది.
- పురుత్పాదక ఇంధనంలో ప్రపంచానికి భారత్ కానుక ' ఇంటర్నేషనల్ సోలార్ అలయెన్స్'
- 136.37 బిలియన్ యూనిట్ల విద్యుత్ ఆదా కాగా, 151.7 మిలియన్ టన్నుల కార్బన్ డయాక్సైడ్ ఉద్గారం తగ్గింది. ప్రభుత్వ సంస్థల కోసం 10 వేల ఈ-వాహనాల కొనుగోలు ప్రక్రియ మొదలైంది.

కాలుష్య రహిత విద్యుదుత్పత్తి పై దృష్టి

- 2020 అక్టోబర్ దాకా జరిగిన మొత్తం విద్యుదుత్పత్తి 3,73,436 మెగావాట్లలో పునరుత్పాదక విద్యుత్ వాటా 89,636 మెగావాట్లు. ప్రభుత్వం 2022 నాటికి 175 గిగావాట్లు, 2035 నాటికి 450 గిగావాట్లు లక్ష్యంగా పెట్టుకుంది.
- పవన, బయో, జలవిద్యుత్ వనరుల లాంటి ఇతర మార్గాలమీద ప్రభుత్వం పట్టుదల చూస్తే 2035 నాటికి ఈ లక్ష్యాన్ని సాధించగలగటం నిజమేనని అర్థమవుతుంది.
- ఇంటర్నేషనల్ సోలార్ అలయెన్స్ పట్ల భారత్ తీసుకున్న చొరవ ఒక ప్రధానమైన మైలురాయి. జాతీయ సౌర మిషన్ ప్రకారం సౌర విద్యుత్ పరికరాల తయారీ మీద దృష్టి పెరిగింది. తద్వారా 2030 నాటికి దేశం స్వావలంబన సాధించాలన్నది లక్ష్యం. ■



అభివృద్ధి దిశలో ఆస్తుల డిజిటైజేషన్

భూమి, ఇళ్ళ యాజమాన్య ధ్రువపత్రాలు సమాజ అభివృద్ధిలో, దేశాభివృద్ధిలో గణనీయమైన పాత్ర పోషిస్తాయి. ఆస్తి రికార్డు అందు బాటులో ఉంటే, ప్రజలకు ఆత్మవిశ్వాసం వస్తుంది. పెట్టుబడులకు కొత్త మార్గాలు కనబడతాయి. స్వయం ఉపాధి కోసం ఆస్తుల రికార్డు ఆధారంగా బాంకులనుంచి సులభంగా అప్పు తీసుకోవచ్చు. సంఘ సంస్కర్త, రాజకీయ నాయకుడు అయిన నానాజీ దేశ్ ముఖ్ చెప్పినట్టు ఒక గ్రామప్రజలు వివాదాల్లో చిక్కుకుంటే వాళ్ళుగాని, సమాజం గాని బాగుపడటం సాధ్యం కాదు. దేశంలోని ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటికీ స్వామిత్వ పథకం కింద 2024 నాటికి ఆస్తి పత్రం ఇస్తామని ప్రధాని నరేంద్ర మోదీ వాగ్దానం చేశారు.

కొత్త ప్రారంభం

- 2020 ఏప్రిల్ లో ప్రారంభమైన స్వామిత్వ పథకం కింద ప్రతి నివాస ఆస్తినీ రిజిస్టర్ చేసి డ్రోన్ సాయంతో మాప్ చేస్తారు.
- దీని వలన ఆస్తుల అమ్మకాలు, కొనుగోళ్ళు సులభమవుతాయి. కుటుంబం తమ యాజమాన్యాన్ని రుజువు చేసుకోగలుగుతుంది.
- ప్రభుత్వ రిజిస్ట్రేషన్ వలన ఆస్తి విలువ మదింపు వీలవుతుంది. ఇప్పటికే లక్షకు పైగా ఆస్తుల జియో టాగింగ్ పూర్తయింది.
- 2020-21లో చేపట్టిన పైలట్ పథకంలో ఉత్తరప్రదేశ్, హర్యానా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరాఖాండ్, కర్నాటక తోబాటు పంజాబ్, రాజస్థాన్ సరిహద్దు గ్రామాలు సహా లక్ష గ్రామాల్లో అమలుచేస్తారు.
- గ్రామాల్లోని ఇళ్ళ యజమానులకు హక్కు పత్రాలు రూపొందించి ఆస్తి కార్డులివ్వటం ఈ పథకం లక్ష్యం.
- స్వామిత్వ పథకం కింద ఎవరైనా తమ అస్తుల సమాచారం తెలుసుకోవటంతో బాటు ప్రింట్లు తీసుకోవచ్చు. దీనివల్ల వక్ఫ్ తదితర ఆస్తుల వివాదాల పరిష్కారం సాధ్యమవుతుంది.
- ప్రభుత్వం, స్థానిక సంస్థలు ఆ ప్రాంతాల్లోని ధరలు నిర్ణయించగలుగుతాయి.
- దీనివలన దాదాపు లక్షమంది ఆస్తి యజమానులు తమ ఆస్తి కార్డులను ఫోన్ల ద్వారా డౌన్ లోడ్ చేసుకోగలిగారు.

కొత్త ఆశ

- **స్వామిత్వ పథకం కింద ఆస్తి డిజిటైజేషన్ ను 2020 ఏప్రిల్ 24 న పంచాయితీ రాజ్ దినోత్సవం సందర్భంగా ప్రారంభించారు.**
- ఈ పథకాన్ని దేశవ్యాప్తంగా దశలవారీగా నాలుగేళ్ళ పాటు (2020-2024) మొత్తం 6.62 లక్షల గ్రామాల్లో అమలు చేస్తున్నారు.
- భూమి యజమానులకు 50 లక్షల ఆస్తి కార్డులు అందించే లక్ష్యంతో వేగంగా సర్వే చేస్తున్నారు
- మధ్య దళారీల నివారణకు, ఒక తరం నుంచి ఇంకో తరానికి ఆస్తి బదలాయింపుకు ఇది దోహదం చేస్తుంది.
- ఆస్తి డిజిటైజేషన్, సంబంధిత సమాచారం ఈ-గ్రామ్ స్వరాజ్ పోర్టల్ లో అందుబాటులో ఉంటుంది. ఆస్తి వివరాలు తనిఖీ చేసుకోవచ్చు.
- అందుబాటులో ఉన్న భూమి ఆధారంగా స్కూల్, మార్కెట్ వంటి ప్రజోపయోగ స్థలాలు నిర్ణయిస్తారు. ■



జ్ఞాన సంపదలో భారత్ నాయకత్వ పాత్ర

21వ శతాబ్దం భారతదేశానిదే అయ్యేలా కష్టపడి పనిచేయాలని ప్రధాని నరేంద్రమోదీ భారతీయులకు పిలుపునిచ్చారు. జాతీయ విద్యావిధానాన్ని ఆవిష్కరించటంతో ఈ లక్ష్య సాధనలో జ్ఞాన సంపద కీలకపాత్ర పోషించగలుగుతుంది. పాఠశాల విద్యలో, ఉన్నత విద్యలో పెద్ద ఎత్తున మార్పుపరమైన సంస్కరణలకు దారితీసి భారత దేశాన్ని ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ తరహాలో స్వయం సమృద్ధం చేస్తుంది. పాఠశాల విద్య, ఉన్నత విద్య పాఠ్యాంశాలు, బోధనావిధానం విద్యార్థుల సంపూర్ణాభివృద్ధి ధ్యేయంగా వారిని 21వ శతాబ్దపు నైపుణ్యాలతో సంసిద్ధం చేస్తాయి. ప్రభుత్వం మానవవనరుల మంత్రిత్వశాఖ పేరును కూడా విద్యా మంత్రిత్వశాఖగా మార్చింది.

అందరికీ విద్య

- బడి మానేసిన దాదాపు 2 కోట్ల మందిని మళ్ళీ ప్రధాన స్రవంతిలోకి తీసుకువస్తారు.
- పాఠశాల చదువులో 10+2 పద్ధతి స్థానంలో 3-8, 8-11, 11-14, 14-18 వయోవర్గాలకు అనుగుణంగా 5+3+3+4 పద్ధతి అమలవుతుంది.
- ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన విధానంలోకి మారుతూ, అంతకుముందు వదిలేసిన 3-6 మధ్య వయసున్న బాలలను పాఠశాల పరిధిలోకి తెస్తారు.
- 5వ తరగతి వరకు బోధనాభాషగా మాతృ/స్థానిక/ప్రాంతీయ భాష ఉంటుంది. కానీ 8వ తరగతి, అంతకంటే మించి కూడా ఉండటం అభిలషణీయం.
- కేంద్రం, రాష్ట్రాలు కలిసి విద్యారంగంలో ప్రభుత్వ పెట్టుబడులు పెంచుతూ, స్థూల జాతీయోత్పత్తిలో 6శాతానికి చేరేట్టు చూస్తాయి.
- ఉన్నత విద్యా సంస్థల అధ్యాపకులకు శిక్షణ ఇవ్వటానికి ఫాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రాం కింద 46 ఎఐసిటిఇ శిక్షణా కేంద్రాలు ప్రారంభించింది.
- నవకల్పనలకు పేటెంట్ సంపాదించుకోవటం మీద అవగాహన పెంచటానికి ప్రభుత్వం కలాం పేరుతో ఐపి సాక్షరత, అవగాహనావిద్య కార్యక్రమం (కపిల) ను ప్రారంభించింది.

అందరినీ కలుపుకుపోయేలా విద్య

- విద్యా మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నేషనల్ మిషన్ ఆన్ ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసీ ఏర్పాటు చేస్తారు.
- పాఠశాల విద్య మొదలు ఉన్నత విద్యాస్థాయి దాకా సంస్కృతం ఒక ఐచ్ఛికాంశంగా ఉంటుంది. భారతదేశపు ఇతర శాస్త్రీయ భాషలు కూడా ఐచ్ఛిక పాఠ్యాంశాలుగా ఉంటాయి.
- పనితీరు మూల్యాంకనం, సంపూర్ణాభివృద్ధి కోసం జ్ఞాన సమీక్ష, విశ్లేషణ (పరఖ్) పేరిట జాతీయ మూల్యాంకన కేంద్రం ఏర్పాటు చేస్తారు.
- లింగభేదం లేకుండా అవకాశాలివ్వటానికి ఒక నిధి, వెనుకబడిన ప్రాంతాలు, వర్గాల కోసం ప్రత్యేక విద్యామండలుల ఏర్పాటు జరుగుతాయి.
- జాతీయ విద్యాసాంకేతిక వేదికను ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానపు వినియోగం మీద స్వేచ్ఛగా అభిప్రాయాలు పంచుకోవటానికి, అభ్యసనం పెంచటానికి, మూల్యాంకనానికి, ప్రణాళికకు, నిర్వహణకు అవకాశం కల్పిస్తారు. ■

ఆయుర్వేదం జీవన సారం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారధ్యంలోని ప్రభుత్వం 2014 లో ఇతర సంప్రదాయ వైద్య విధానాలైన ఆయుర్వేదం, యోగ, నేచురోపతీ, యునాని, సిద్ధ, హోమియోపతి ని సమీకృతం చేసి ఆయుష్ పేరుతో ఒక ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ప్రభుత్వ కృషివల్లనే 2015 నుంచి ఏటా జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా పాటిస్తున్నారు. అదే యావత్ ప్రపంచాన్ని ఆయుర్వేదం వైపు ఆకర్షించేట్టు చేసింది. ఆ విధంగా ఇప్పుడు మన ప్రాచీన వైద్య విధానం అంతర్జాతీయ గుర్తింపు సాధించుకుని దేశదేశాలకూ మార్కెట్ ను విస్తరించుకుంది.

> “ ఆయుర్వేదం భారత వారసత్వ సంపద. యావత్ మానవాళి శ్రేయస్సు కోసం దీని విస్తరింపు చాలా ముఖ్యం. మన సంప్రదాయ విజ్ఞానం ఇప్పుడు ఇతర దేశాలను సైతం సుసంపన్నం చేసున్నదంటే సంతోషించని భారతీయుడెవరు?

నేటి జీవనశైలిలో ఆయుర్వేద ప్రాధాన్యం గురించి ప్రధాని నరేంద్ర మోదీ చెప్పిన మాటలు ఎంతో విలువైనవి. ఈ ప్రత్యామ్నాయ వైద్య విధానాన్ని ఎంతోకాలంగా భారతదేశంలో ఆచరిస్తూ ఉన్నారు. కరోనా సంక్షోభ సమయంలో అది తన విలువను చాటుకుంది. కోవిడ్-19 కు ఏ విధమైన చికిత్సా అందుబాటులో లేని సమయంలో ఆయుర్వేదం, యోగా మాత్రమే రోగనిరోధక శక్తిని పెంచే సాధనాలని సందేహాలకు అతీతంగా నిరూపించుకున్నాయి. పైగా, ప్రపంచం నలుమూలలా ఉన్న వైద్య నిపుణులు కూడా దీన్ని ఆమోదించారు. కరోనా పట్ల సమర్థంగా వ్యవహరించిన తీరు కారణంగా యావత్ ప్రపంచం భారత్ వైపే చుస్తూ ఉండిపోయింది. ఇప్పుడు ఆధునిక వైద్యులు ఆయుర్వేదం పట్ల తమకున్న చిన్నచూపును సమర్థించుకోలేని పరిస్థితి ఏర్పడింది. మరింత మంది ప్రజలు తమ అనారోగ్యాలకు ఆయుర్వేదం మీద ప్రధానంగా ఆధారపడుతూ ఉండటంతో ఆయుర్వేదం తన సామర్థ్యాన్ని నిలబెట్టుకునే దశకు చేరుకుంది.

దుష్ప్రభావాలు లేని ఆయుర్వేదం

ఏదో రకంగా ఆయుర్వేదం దాదాపు ప్రతి ఇంటికీ చేరుకుంది. ప్రతి భారతీయ కుటుంబంలోనూ అన్ని రకాల ఆయుర్వేద మందులూ ఉండటం ఎవరికైనా సులభంగా కనిపిస్తుంది. అల్లోపతి మందుల వలన దుష్ప్రభావాలు ఉండటం కూడా ఎక్కువమంది ఆయుర్వేదం వైపు చూడటానికి ప్రధాన కారణం. ఈ వైద్య విధానం క్రమంగా మరింత ప్రజాదరణ చూరగొంటోంది. సౌందర్య సాధనాలు మొదలుకొని తినుబండారాల దాకా ప్రజల దైనందిన జీవితాల్లో ఆయుర్వేదం ఒక భాగం కావటం గమనించవచ్చు.

ఆయుర్వేదం విశిష్టత

ఈ ప్రాచీన వైద్య విధానం ధ్యానం, మందులతో చికిత్స సహా దానికున్న వైవిధ్య భరితమైన లక్షణాల కారణంగా ఆధునిక జీవన విధానంలో భాగంగా మారింది.

పర్యాటకం

వత్తిడిని ఎదుర్కోవటానికి మరింత మంది యోగా, ధ్యానం, ఆయుర్వేదం వైపు మొగ్గుచూపుతున్నారు. ఇప్పుడు కేరళ, కర్నాటక, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ లాంటి ప్రదేశాలు ఆయుర్వేద పర్యాటక కేంద్రాలుగా ప్రసిద్ధమవుతున్నాయి

పంచకర్మ

చెరువులో పూడిక పేరుకున్నట్టే మన దేహంలో విషపదార్థాలు నిల్వ ఉంటున్నాయి. అలాంటి స్థితిలో వాంతులు, నాసిక వస్తి, రక్తపోటు ద్వారా దేహాన్ని పరిశుద్ధం చేయటానికి పంచకర్మ ఒక సమర్థవంతమైన విధానం.

సౌకర్యాలు

ఆయుర్వేద ఆస్పత్రులు, మందుల షాపుల సంఖ్యలో గణనీయమైన పెరుగుదల ఉంది. చివరికి ఆయుర్వేదంలో ఎయిమ్స్ లాంటి వైద్య సంస్థలు సైతం 2016 నుంచి పరిశోధనలు సాగిస్తున్నాయి.

మార్కెట్

ప్రపంచ మార్కెట్ ఆయుర్వేదం వాటా 8 కోట్ల డాలర్లు. అది 2050 నాటికి 6 లక్షల కోట్లకు పెరుగుతుందని అంచనా.

ఆయుర్వేద అద్భుతం

ఆఫ్ఘనిస్తాన్ కు చెందిన 8ఏళ్ళ మహమ్మద్ మూసా కథ ద్వారా కూడా ఆయుర్వేద ప్రాధాన్యాన్ని అంచనా కట్టవచ్చు. 2015 లో మూసా ఆఫ్ఘనిస్తాన్ నుంచి వచ్చాడు. అతడి మెడ సొంతగా నిలబడటానికి ఎలాంటి ఆధారమూ లేదు. ఆఫ్ఘనిస్తాన్ లోనూ, భారత్ లోనూ పెద్ద ఆస్పత్రులలోయూసఫ్ నైమి ఖరీదైన వైద్యం చేయించటంలో విఫలమైన అతడి తండ్రి ఆయుర్వేదాన్ని నమ్ముకున్నాడు. కనీసం రెండు నిమిషాలపాటు కూడా నిలబడలేని, నడవలేని మూసా కేవలం ఆరు నెలల ఆయుర్వేద చికిత్సతోనే 6 నుంచి 8 నిమిషాలపాటు నడవగలుగుతున్నాడు.

ఆయుర్వేదంలో ఎనిమిది శాఖలు

ఆయుర్వేదం, అల్లోపతి పరస్పరం పరిపూరకాలు. అల్లోపతి తక్షణ ఉపశమనం కలిగిస్తే, ఆయుర్వేదం వ్యాధి మూలకారణాన్ని తొలగిస్తుంది. అందులో శస్త్ర చికిత్స మొదలు కాన్సర్ దాకా అన్ని రకాల చికిత్సలూ ఉన్నాయి. క్రీస్తు పూర్వం 1000 సంవత్సరాల కిందటే ఆయుర్వేదం 8 శాఖలుగా ఉంది. అందులో ఔషధం, శిశుసంరక్షణ, న్యూరాలజీ, శస్త్ర చికిత్స, చెవి-ముక్కు గొంతు, దంతచికిత్స, విషసంబంధ శాస్త్రం, రసాయన ఔషధం, ప్రాచీన ఔషధం ఉన్నాయి. ప్రతిశాఖకూ వివరంగా రాసిన తాళపత్ర గ్రంథాలున్నాయి. అంతే కాకుండా జంతువులకు, మొక్కలకూ విడిగా చికిత్సలున్నాయి. అయితే, ఇంత విస్తృతమైన శాస్త్రం ఇంత కాలం భారతదేశంలో ఎందుకు వెనుకబడిందనే ప్రశ్న వస్తుంది. 11, 12 శతాబ్దాలలో విదేశీ దాడులు దెబ్బతీశాయి. ఆ తరువాత 1835లో బ్రిటిష్ పాలనలో కోల్ కతా లోని ఆయుర్వేద కళాశాలను ఆధునిక వైద్య కళాశాలగా మార్చారు. ఆయుర్వేద వైద్యులకు శిక్షణారాహిత్యం అంటగట్టారు. ఆయుర్వేదాన్ని, యునానీనీ, హోమియోపతిని పక్కనబెట్టి అల్లోపతిని తప్పనిసరిచేస్తూ బ్రిటిషర్లు ఒక చట్టం చేశారు.

యోగా, ఆయుర్వేద ప్రయాణం

స్వాతంత్ర్యం వచ్చిన రెండు దశాబ్దాల తరువాత 1970 లో ఆయుర్వేద, యునాని వైద్యులకు చట్టపరమైన రక్షణ లభించింది. 1995 లో దాన్ని ఒక ప్రత్యేక విభాగంగా మార్చారు. 2003 లో వాజ్ పేయ్ ప్రధానిగా ఉన్న కాలంలో దాని పేరు ఆయుష్ గా మార్చారు. అయితే, 2014 లో ప్రధాని నరేంద్ర మోదీ ఆయుష్ ను ప్రత్యేక మంత్రిత్వశాఖగా విభజించారు. 2014 సెప్టెంబర్ 27న ఆయన ఐక్యరాజ్యసమితిలో యోగా విశిష్టత గురించి చెప్పి

మారుతున్న ఆయుష్ ముఖచిత్రం

- ఆరేళ్ళకాలంలో 200 నుంచి 711కు చేరటం ద్వారా ఆయుష్ కాలేజీల సంఖ్య గణనీయంగా పెరిగింది.
- 435 కొత్త ఆయుష్ ఆస్పత్రులతో మొత్తం సంఖ్య 4035కు చేరింది.
- 2014-18 మధ్య కొత్తగా 1821 డిస్పెన్సరీలు ఏర్పాటు కాగా ఇప్పుడు దేశవ్యాప్తంగా 27,951 ఉన్నాయి.
- దేశంలో ఇప్పుడు 8 లక్షలమంది ఆయుర్వేద వైద్యులున్నారు.
- ఆయుష్ కేంద్రాల ద్వారా దాదాపు 18 కోట్ల మంది రోగులు లబ్ధిపొందారు.
- దేశంలో లైసెన్స్ పొందిన ఆయుష్ దుకాణాలు 9,000 ఉన్నాయి.

కరోనా టీకాలు

- కరోనా టీకా అనే అతిపెద్ద లక్ష్యం కోసం ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. భారతదేశంలో కోవిషీల్డ్ మీద సీరమ్ ఇన్‌స్టిట్యూట్, కొవాక్సిన్ మీద భారత్ బయోటెక్- ఐసిఎంఆర్, జైకోవ్-డి కోసం జైడస్ కాడిల్లా పనిచేస్తున్నాయి.
- జనవరినాటికల్లా దేశానికి టీకామందు అందుతుంది. దాని రవాణా, నిల్వ, యుద్ధ ప్రాతిపదికన టీకాలివ్వటం కోసం ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ మొత్తం కార్యక్రమాన్ని ప్రధాని స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.
- డాక్టర్ వికె పాల్ నాయకత్వంలో నేషనల్ వాక్సిన్ కమిటీ ఒక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది. 2021 మార్చి నుంచి మే వరకు టీకాలు తీసుకునే దాదాపు 31 కోట్లమందిని గుర్తిస్తున్నారు.

ప్రధాన మంత్రి జన ఔషధి

- మార్కెట్ ధర కంటే 90 శాతం చౌకగా మందులు అందిస్తూ నేడు దేశంలోని 700 జిల్లాల్లో 6,600 జన ఔషధ కేంద్రాలు పనిచేస్తున్నాయి.
- ఈ కేంద్రాల్లో 1250 రకాల మందులు, 204 శస్త్రచికిత్స పరికరాలు ఉన్నాయి. ప్రభుత్వం ద్వారా మహిళలకు అందే శానిటరీ పాడ్స్ ను రూ.1 చొప్పున ఈ కేంద్రాలే పంపిణీ చేస్తున్నాయి.

కొత్త ఆకాంక్ష

- ఈ ఏడాది దేశానికి సొంత కరోనా టీకా అందుతుంది. టీకాల కార్యక్రమానికి ప్రభుత్వం సన్నద్ధమైంది.
- ప్రభుత్వం యోగాకు పోటీ ఆట ప్రతిపత్తి కల్పించింది. దీనివల్ల మరింత మంది యోగాకు ఆకర్షితులవుతారు.
- ఖేలో ఇండియా ప్రచారోద్యమం కింద విశ్వవిద్యాలయ క్రీడల్లో యోగాను తప్పనిసరి చేసే కృషి జరుగుతోంది.యోగాలో నాలుగు రకాల అంశాలలో 7 విభాగాల కింద 51 పతకాలు ఇవ్వాలని ప్రతిపాదించారు.
- దాదాపు అన్ని జిల్లాల్లోను జన ఔషధి కేంద్రాలు ప్రారంభిస్తారు. రూపాయికే శానిటరీ పాడ్ ఇచ్చే పథకాన్ని దేశమంతటా విస్తరిస్తారు.

అంతర్జాతీయ గుర్తింపు తెచ్చారు. ఏటా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పాటించాలని ఐక్యరాజ్యసమితి 193 సభ్యదేశాల మద్దతుతో ఏకగ్రీవంగా ఆమోదించింది. మొదటి అంతర్జాతీయయోగా దినోత్సవం 2015 జూన్ 21 నాడు న్యూ ఢిల్లీ రాజ్ పథ్ లో 35,985 మంది పాల్గొనటం, 84 దేశాలు యోగాదినోత్సవం పాటించటం గిన్నీస్ బుక్ లో రెండు ప్రపంచ రికార్డులు నెలకొల్పింది.

ఆయుష్మాన్ భారత్

అందరికీ ఆరోగ్యరక్షణ కల్పించేదిశలో ప్రభుత్వం తనదైన ముద్రవేస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోక్షరక్షణ పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకం కింద 50 కోట్లమందికి పైగా ప్రజలు రూ. 5 లక్షల దాకా ఉచిత చికిత్స పొందుతున్నారు.

ఉద్యోగావకాశాలు

రైల్వేల తరువాత ఆరోగ్యరంగమే అతిపెద్ద ఉపాధి వనరుగా మారుతోంది. కరోనా సంక్షోభ సమయంలో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద పిపిఇ కిట్స్ తయారీదారుగా భారత్ మారటమే అందుకు ఉదాహరణ. ఎన్-95 మాస్కుల తయారీలోనూ అదే కథ పునరావృతమవుతోంది. ■

జై జవాన్, జై కిసాన్ తరువాత ఇప్పుడు జై విజ్ఞాన్, జై అనుసంధాన్

'టెక్నాలజీకే ప్రథమ తాంబూలం' అనే ఆలోచనకు అనుగుణంగా ప్రభుత్వం దేశంలోని ప్రతి గ్రామానికీ హైస్పీడ్ ఆప్టికల్ ఫైబర్ ఇంటర్నెట్ కల్పిస్తోంది. 2014కు ముందు కేవలం ఐదు డజన్ల పంచాయితీలే ఆప్టికల్ ఫైబర్ కేబుల్ తో అనుసంధానమయ్యాయి. కానీ, గత ఐదేళ్లలో దాదాపు లక్షన్నర గ్రామ పంచాయితీలకు ఆ సౌకర్యం ఉంది. అటల్ ఇన్నొవేషన్ మిషన్, స్టార్టప్ ఇండియా లాంటి పథకాలు నవకల్పనల పరంగా నవభారతానికి రెక్కలు తొడిగాయి.

కమ్యూనికేషన్



సమాచారం, కమ్యూనికేషన్ లో నవశకం

- భారత్ నెట్ ప్రాజెక్ట్ కింద లక్షన్నర గ్రామ పంచాయతీలు ఆప్టికల్ ఫైబర్ కేబుల్ తో అనుసంధానమయ్యాయి.
- ఇంటర్నెట్ వాడకం పట్టణ ప్రాంతాలకంటే గ్రామీణ ప్రాంతాల్లోనే ఎక్కువగా ఉంది.
- గత ఆరేళ్ళలో భారతదేశంలో ఇంటర్నెట్ ధర 56 శాతం చౌకగా మారింది.
- 3.75 కోట్ల మంది వాడకందారులున్న ఉమాంగ్ యాప్ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల 2039 సేవలు ఒక క్లిక్ దూరమే
- 5682 రైల్వేస్టేషన్లలో ఉచిత వైఫై సౌకర్యం ఉంది. అందులో 70 శాతం గ్రామీణ రైల్వే స్టేషన్లున్నాయి.

కమ్యూనికేషన్ విప్లవం

- 2021 నాటికి ప్రతి రోజూ 600 గ్రామాల చొప్పున హైస్పీడ్ ఇంటర్నెట్ తో అనుసంధానమవుతాయి.
- ముందుగా ప్రభుత్వం గ్రామపంచాయితీలకు ఇంటర్నెట్ ఇవ్వాలనుకుంది. కానీ, ఇప్పుడు మిగిలిన 80 వేల పంచాయతీలతోబాటు గ్రామాలన్నిటికీ ఇవ్వబోతోంది.
- ఒక నివేదిక ప్రకారం 2023 నాటికి భారతదేశంలో ఇంటర్నెట్ వాడకందారుల సంఖ్య 83.5 కోట్లకు చేరుతుంది.

శాస్త్రవిజ్ఞానం,నవకల్పన



నెరవేరిన కలలు

- భారతదేశం తొలిప్రయత్నంలోనే మార్స్ ఆర్బిటర్ మిషన్ పూర్తి చేసింది. దానికైన ఖర్చు కిలో మీటర్ కు రూ. 7 మాత్రమే. అంటే ఆటో చార్జ్ కంటే తక్కువ.
- అంతరిక్షం ఆవల ఉండే ఉపగ్రహాన్ని అడ్డుకోగల సామర్థ్యం రుజువు చేసుకుని అలాంటి దేశాల్లో నాలుగోది అయింది.
- ఒకే మిషన్ లో 104 ఉపగ్రహాలు ప్రయోగించి భారత్ చరిత్ర సృష్టించింది.
- 50 వేలకు పైగా స్టార్టప్స్ తో భారతదేశం స్టార్టప్ ఆర్థిక వ్యవస్థలో మూడో అతిపెద్ద దేశంగా మారింది.
- అటల్ ఇన్ క్యుబేషన్ సెంటర్ కింద కేవలం రెండేళ్ళలో 69,000 స్టార్టప్స్ రిజిస్టర్ అయ్యాయి.

ముందున్న భవిష్యత్

- డిజిటల్ ఇండియా మిషన్ కింద వచ్చే పదేళ్ళలో గూగుల్ రూ. 75,000 కోట్లపెట్టుబడి పెట్టబోతోంది.
- వచ్చే 15 ఏళ్ళలో కృత్రిమ మేథ కింద రూ. 7 లక్షల కోట్ల పెట్టుబడి ఉంటుంది.
- గగన్ యాన్ మిషన్ కు ఆమోదం; దీని కింద 2022 నాటికి ముగ్గురు భారతీయులను అంతరిక్షంలోకి పంపుతారు. ■



నవ భారతావనికి

నవీన పార్లమెంట్ భవనం

"స్వాతంత్ర్యానంతరం పాత పార్లమెంట్ భవనం భారతదేశానికి కొత్త దిశానిర్దేశం చేసింది. ఈ కొత్త భవనం ఆత్మ నిర్భర్ భారత్ నిర్మాణానికి సాక్ష్యమవుతుంది."

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

న్యూ ఢిల్లీలోని సంసద్ మార్గ్ లో 2020 డిసెంబర్ 10న కొత్త పార్లమెంట్ భవనానికి జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో భూమిపూజ చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ

ప్రధాని ప్రసంగపు పూర్తి పాఠం కోసం క్యు ఆర్ కోడ్ స్కాన్ చేయండి.

న్యూ ఢిల్లీలోని సంసద్ మార్గ్ లో 2020 డిసెంబర్ 10న కొత్త పార్లమెంట్ భవనానికి జరిగిన శంకుస్థాపన సూచకంగా శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ

దూసుకుపోతున్న ఆర్థిక వ్యవస్థ

క్రీస్తుశకారంభం నుంచి 2000వ సంవత్సరం మధ్య పదిహేడున్నర శతాబ్దాలపాటు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ కు మూడోవంతు వాటా ఉండేది. కానీ, స్వాతంత్ర్యానంతరం ఏడు దశాబ్దాలలో కీ 3 ట్రిల్లియన్ల డాలర్లను మించలేకపోయింది. ప్రభుత్వం తీసుకున్న కొన్ని చర్యల ఫలితంగా దేశం త్వరలో 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారే మార్గంలో సాగుతోంది. 2014లో అధికార పగ్గాలు చేపట్టిన ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని ప్రభుత్వం ప్రారంభించిన ఆర్థిక సంస్కరణల ఫలితంగా సామాన్య మానవుడి జీవన ప్రమాణంలో చెప్పుకోదగినంత పెరుగుదల కనిపించింది.

దేశవ్యాప్తంగా ఏకరూప పరోక్ష పన్ను నిర్ణయం, అంటే – వస్తు, సేవా పన్ను (జి.ఎస్.టి), వందేళ్ళలో అతి తక్కువ కార్పొరేట్ పన్ను, దివాలా ప్రకటన నియమావళి, నల్లధనం ఏరివేతకు పెద్దనోట్ల రద్దు, పన్ను సంస్కరణలు, వర్తకానికి ఏకగవాక్ష అనుమతుల విధానం వంటి నిర్ణయాలు భారత ఆర్థిక వ్యవస్థ మీద పెను ప్రభావం చూపాయి. విదేశీ పెట్టుబడుల పెరుగుదలను చూపే గ్రాఫ్, ప్రపంచదేశాల్లో భారతదేశపు వ్యాపార నిర్వహణకు సులభతరం చేయటంలో ప్రపంచదేశాల్లో భారతదేశపు ర్యాంకు అందుకు నిదర్శనాలు.

కరోనా మహమ్మారి దేశాన్ని అతలాకుతలం చేస్తున్నప్పుడు ప్రధాని ఇచ్చిన "ప్రాణం ఉంటే ఏదైనా సాధిస్తాం" అనే పిలుపు దేశాన్ని ఆకట్టుకుంది. అదే సమయంలో ఈ సంక్షోభాన్ని అదుపు చేయటానికి ఆయన లాక్ డౌన్ విధించాలన్న నిర్ణయం తీసుకున్నారు. వ్యాధి

దివాలా ప్రకటన నియమావళి (ఐబిసి):
రుణగ్రస్తుల నిరర్థక ఆస్తుల (ఎన్.పి.ఎ) తగ్గింపు

- ఒక రుణగ్రస్తుడు అప్పు తిరిగి చెల్లించలేకపోతే ఆ అప్పును నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా ప్రకటిస్తున్నారు.
- ఒక వ్యాపారి అప్పు తిరిగి కట్టలేకపోవటం వలన బ్యాంకుల ఆరోగ్యపరిస్థితి దెబ్బతినటమే గాక, ఆర్థిక వ్యవస్థ బలహీనమవుతుంది. చివరికి ప్రభుత్వ రంగ బ్యాంకుల, ఆర్థిక సంస్థల నష్టాల ప్రభావం పడేది ప్రభుత్వ ఖజానా మీదనే.
- ఈ సమస్యను పరిష్కరించే క్రమంలో ప్రభుత్వం మొట్టమొదటిసారి దివాలా ప్రకటన నియమావళి అమలుచేసిందిదీని తరువాత నిరర్థక ఆస్తులు 9 శాతం మేర తగ్గాయి.
- దివాలా పరిష్కారాల సూచిలో అంతర్జాతీయంగా భారత్ ర్యాంకు 2014 లో 137 కాగా, ఇప్పుడు 52వ ర్యాంకులోకి వచ్చింది.

నవోదయం

జి.ఎస్.టి: ఒకదేశం, ఒక పన్ను

- వస్తు, సేవల పన్ను (జి.ఎస్.టి)ని 101వ రాజ్యాంగ సవరణ కింద అమలుచేశారు. 2017 జూన్ 30 అర్థరాత్రి పార్లమెంట్ సమావేశాన్ని ఏర్పాటుచేసి మరీ బిల్లును ఆమోదించారు.
- జి.ఎస్.టి కి ముందు పన్ను రేట్లలో ఏకరూపత ఉండేది కాదు. సంక్లిష్టత, అయోమయం ఉండేవి. దేశంలో ఆర్థికవ్యవస్థ సమీకృతానికి దారితీసిన విప్లవాత్మక చర్య జి.ఎస్.టి.
- పన్ను విధింపును నాలుగు రేట్లలో 5,12,18, 28 శాతాలుగా నిర్ణయించారు. అందులో నిత్యావసరాలు మొదలుకొని విలాస వస్తువులదాకా ఉన్నాయి. దేశంలో మొత్తంగా పెట్టుబడుల వాతావరణాన్ని మెరుగుపరచటంలో జి.ఎస్.టి ఒక కీలకమైన మైలురాయిగా నిలిచింది.
- ఇది మేక్ ఇన్ ఇండియాకు ఊతమిస్తోంది.

పెద్దనోట్ల రద్దు: పారదర్శకత దిశగా ఒక విప్లవాత్మకమైన అడుగు

- 2016 నవంబర్ 8న తీసుకున్న పెద్దనోట్ల రద్దు నిర్ణయంనగదు రహిత ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాది వేసింది. బలమైన, పారదర్శకమైన ఆర్థిక వ్యవస్థ దిశలో విప్లవాత్మకమైన అడుగు
- దీని ఫలితంగా ఆదాయం పన్ను రిటర్న్ లు దాఖలు చేసేవారి సంఖ్య 4 నుంచి 6.79 కోట్లకు పెరిగింది.
- నికర ప్రత్యక్ష పన్నుల వసూళ్ళు 2014-15 లో రూ. 6,95,792 నుంచి 10,50,678 కోట్లకు పెరిగాయి.
- 2016-17లో యుపిఐ లావాదేవీలు 6,592 కోట్లు కాగా 2019-20లో 21 లక్షల కోట్లు దాటాయి. 2020 నవంబర్ లోనే 3.90 లక్షల కోట్లు దాటటం విశేషం.
- కార్పొరేట్ పన్ను రిటర్న్ లు 2016లో 8 లక్షలు కాగా 2019లో 9.34 లక్షలయ్యాయి.
- 2016 నవంబర్ లో కరెన్సీ చెలామణి 17.74 లక్షలకోట్లు. 2019 డిసెంబర్ లో 22.35 లక్షల కోట్లు.
- 2017 ఏప్రిల్ నుంచి 2020 సెప్టెంబర్ దాకా ఐటి శాఖ దాడుల్లో రూ. 3950 కోట్ల అప్రకటిత ఆస్తి తేలింది.
- ఐటి శాఖ దాడుల ద్వారా రూ. 45,218 కోట్ల అప్రకటిత ఆదాయాన్ని వసూలు చేశారు.
- పెద్దనోట్ల రద్దు అనంతరం బాంకింగ్ వ్యవస్థలోకి రూ. 3 లక్షలకోట్లు తిరిగి వచ్చాయి.

కార్పొరేట్ పన్ను: కంపెనీల పై పన్ను భారం తగ్గింపు

అంతకు ముందు స్వదేశీ కంపెనీల మీద 30 శాతం కార్పొరేట్ పన్ను విధించేవారు. దీనికి సర్ ఛార్జ్ అదనం. ఇప్పుడు దీన్ని 22 శాతానికి తగ్గించారు. ఈ తాజా రేట్ల ఫలితంగా సర్ ఛార్జ్ తో కలిపి అది 25.17 శాతం అయింది. ఇది వర్తకానికి మేలు చేస్తుంది. తయారీ యూనిట్లకు మేలు చేయటంతోబాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది.

వ్యాపార నిర్వహణ సులభతరం: దేశం ఎంతో ముందుంది

- ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం భారతదేశం నిరుటి 77వ స్థానం నుంచి 14 స్థానాలు దాటి 63వ స్థానానికి ఎగబాకింది. 2014 లో భారత ర్యాంకు 142.
- వ్యాపార నిర్వహణ సులభతరం చేయటంలో ర్యాంకులివ్వటానికి ప్రాతిపదిక- నిర్మాణ అనుమతులు తెచ్చుకోవటం, రుణం, చిన్న మదుపుదారుల రక్షణ, పన్ను చెల్లింపు, విదేశీ వర్తకానికి దరఖాస్తు, విద్యుత్ పొందటం, ఆస్తి రిజిస్ట్రేషన్, మైనారిటీ మదుపుదారుల రక్షణ, దివాలా పరిష్కార ప్రక్రియ తదితర అంశాలు

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్.డి.ఐ): దేశానికి సరికొత్త రికార్డు

- విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 2008-14 మధ్య 231.37 బిలియన్ డాలర్లుండగా 2014-20 మధ్య 55%పెరిగాయి. 2019లో విదేశీ పెట్టుబడులు అందుకున్న దేశాల్లో భారత్ ర్యాంకు 9.
- 2020-21 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-ఆగస్టు మధ్య దేశానికి 27.1 బిలియన్ డాలర్ల పెట్టుబడులు అందాయి. అదే కాలంలో నిరుటి కంటే ఇది 16% ఎక్కువ.

పన్ను సంస్కరణలు: పన్ను చెల్లింపుదారుల నిజాయితీకి సత్కారం

- 2020 ఆగస్టులో నిజాయితీపరులకు సత్కారం పేరుతో పన్ను పారదర్శకతకు వేదిక ఏర్పాటైంది
- పన్ను చెల్లింపుదారు, ఆదాయంపన్ను అధికారి, శాఖ బాధ్యతలు స్పష్టంగా నిర్దేశించారు.

పిఎంజెడివై: 40 కోట్ల మందికి పైగా బ్యాంకు ఖాతాలు

- ప్రధాన మంత్రి జన్ ధన్ యోజనను 2015 ఆగస్టు 28న ప్రారంభించారు.
- ఇప్పటిదాకా 40.38 కోట్లకు పైగా ఖాతాలు తెరచారు. ఇందులో 55.2% ఖాతాలు మహిళలవి.
- ప్రత్యక్ష లబ్ధి బదలీ (డిబిటి)
- 2014 నుంచి ఇప్పటిదాకా రూ. 13.23 లక్షలకోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి వెళ్ళాయి.
- దీనివలన మోసాలు, అవినీతి తొలగిపోయాయి.ప్రభుత్వం ఇప్పటిదాకా రూ. 1.78 లక్షల కోట్లు ఆదా చేసింది.

ఎదుగుదలకు కొత్త లక్ష్యాలు

- **జి.ఎస్.టి వ్యవస్థను మరింత సరళం చేశారు. గతంలో సగటు రేటు 14.4% కాగా ఇప్పుడు 11.8% కు తగ్గించారు. అన్ లాక్ దశల తరువాత అక్టోబర్, నవంబర్ నెలల్లో జి.ఎస్.టి వసూళ్ళు లక్ష కోట్లు దాటటంలో ప్రభావం కనబడింది**
- **పరోక్ష మదింపు చేపట్టటం వలన ఆదాయపన్ను చెల్లింపుదారు సమస్య ఏదైనా తక్షణం పరిష్కరిస్తున్నారు.**
- **పిఎంజెడివై కింద డిసెంబర్ దాకా 40.38 కోట్ల బ్యాంకు ఖాతాలు తెరిచారు. కుటుంబంలో కనీసం ఒకరికైనా ఖాతా ఉండాలన్నది పథక ఆరంభంలో లక్ష్యం. కుటుంబంలో ప్రతి వయోజనుడూ ఖాతా తెరవాలని నిర్దేశించారు.**
- **ఇప్పుడు ఆర్థిక వ్యవస్థ కోలుకొంటున్న క్రమాన్ని 'V' అక్షరంతో పోల్చవచ్చు. రానున్న కాలంలో వచ్చే ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ అత్యంత వేగంగా ఎదుగుతుందని ఐఎంఎఫ్ చెప్పింది.**

వ్యాప్తిని నిరోధించటానికి దేశం పూర్తిగా సన్నద్ధం కాగానే "ప్రాణంతోబాటు ప్రపంచం కూడా" అనే నినాదమిచ్చారు. దశలవారీగా ఆంక్షల సడలింపు మొదలవగానే ఆర్థిక వ్యవస్థ మళ్ళీ పట్టాల మీదికి ఎక్కటం మొదలైంది.

దేశాన్ని మళ్లీ అధిక ఎదుగుదల మార్గంలో పెడుతూ ఎదుగుదల శాతం10 కి పైగా ఉంటుందని ఎక్కువ మంది ఆర్థికవేత్తలు అంచనావేశారు. కోవిడ్ వలన అర్థిక వ్యవస్థ మీద పడిన దారుణ ప్రభావం ఇక ముగిసినట్టే కనబడుతోంది. కోలుకుంటున్న శాతం వచ్చే రెండు త్రైమాసికాలలో రెండంకెలకు చేరుకునే సూచనలు కనిపిస్తున్నాయి. ఆర్థిక వ్యవహారాల శాఖ వారి నెలవారీ ఆర్థిక సమీక్ష (నవంబర్ 2020) ప్రకారం ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు V ఆకారంలో కోలుకుంటున్న తీరు ప్రదర్శిస్తోంది. ప్రభుత్వ పట్టుదల కారణంగానే అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు సానుకూల రేటింగ్స్ ఇస్తూ ఉన్నాయి. 2021 సంవత్సరానికి మూడీ సంస్థ భారత ఆర్థిక ఎదుగుదల అంచనాను 8.1 శాతం నుంచి 8.6 శాతానికి పెంచింది. గోల్డ్ మన్ శాక్స్, బార్ క్లేస్ కూడా వాటి అంచనాలు పెంచాయి. ఆక్స్ ఫర్డ్ ఎకనమిక్స్ వారి ఒక నివేదిక ప్రకారం భారత ఆర్థిక వ్యవస్థ అనుకున్నదానికంటే వేగంగా కోలుకుంటోంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) తన తాజా నివేదికలో ప్రపంచ ఆర్థిక స్థితిగతులను వివరిస్తూ భారతదేశాన్ని వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా అభివర్ణించింది.ఐఎంఎఫ్ అంచనా ప్రకారం 2021లో భారత ఆర్థిక ఎదుగుదల ప్రపంచంలోనే అత్యధికంగా సుమారు 8. 8శాతం ఉంటుంది. ■

కాశీవిశ్వనాథ్ ధామ్ కు కొత్త హంగులు

వారణాశిలో కాశీవిశ్వనాథ్ ధామ్ పనుల మీద ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక దృష్టి సారించటం వలన ప్రణాళిక, అమలు లో అది ప్రతిఫలించి 2021 లో పూర్తి కాబోతోంది.



ప్రపంచంలోనే అతి పురాతన నగరమైన వారణాశి లోపల ఎంతో విలువైన సంపదకు చిహ్నాలు ఉన్నప్పటికీ కాంక్రీట్ అరణ్యంలో అవి మరుగునపడ్డాయి. స్థానిక పార్లమెంట్ సభ్యుడైన నరేంద్ర మోదీ తీసుకున్న చొరవ, ప్రణాళిక, ఆచరణ కారణంగా శిథిలావస్థలో ఉన్న నిజమైన శిల్ప సౌందర్యపు అద్భుతాలు బైటపడ్డాయి. ఆక్రమణల కారణంగా ఈ ఆలయాలు, ఇతర భవనాలు అందుబాటులో లేకుండా పోయాయి. కాశీ విశ్వనాథ్ కారిడార్ వలన దాదాపు 50 ప్రాచీన ఆలయాలు కొత్తగా ప్రాణం పోసుకోవటమే కాదు, కాశీ విశ్వనాథ ఆలయానికి కొత్త రూపురేఖలు వచ్చాయి. ప్రధాని 2019 మార్చి 8న ఈ కారిడార్ కు శంకుస్థాపన చేశారు. అప్పటినుంచి పనులు చురుగ్గా సాగుతూ2021 ఆగస్టుకల్లా పూర్తవుతాయని అంచనా వేస్తున్నారు. ఈ ప్రాజెక్టు 50,261 చదరపు మీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ప్లాన్ ప్రకారం ఈ మొత్తం ప్రాంగణంలో 24 భవనాలు నిర్మాణంలో ఉన్నాయి. ఇప్పటికే 28% పని పూర్తి కాగా 2021 ఆగస్టునాటికి ప్రజల సందర్శనార్థం అందుబాటులోకి వస్తాయి.

- ఈ ప్రాజెక్టు కింద 63 చిన్న, మధ్య తరహా, పెద్ద ఆలయాల మరమ్మతు, జీర్ణోద్ధరణ జరుగుతాయి. వాటిలో పంచపాండవ, గంగేశ్వర మహాదేవ, మనోకామేశ్వర, నీలకంఠ మహాదేవ, ద్వాదశ లింగ ఆలయాలతోబాటు ఇంకెన్నో ఉన్నాయి. గోయెంకా గ్రంధాలయ ఆధునీకరణ పనులు కూడా సాగుతున్నాయి.
- ప్రాజెక్టుకింద చేపట్టే జీర్ణోద్ధరణ పనులవలన దెబ్బతినే 314 భవనాలను గుర్తించి అందులో నివసించే వారి పునరావాసం విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.
- 3,175 చదరపు మీటర్ల విస్తీర్ణమున్న ఆలయప్రాంగణం ఈ ప్రాజెక్టులో ప్రధాన ఆకర్షణ.
- దీంతోబాటు మందిర్ చౌక్, సిటీ మ్యూజియం, వారణాశి గ్యాలరీ,బహుళార్థక భవనం, పర్యాటకుల సేవాకేంద్రం, ముముక్షు భవనం, అతిథి గృహం, నీలకంఠ మండపం, భద్రతా కార్యాలయం, భోగశాల, ఆధునిక్ పుస్తక కేంద్రం, అల్పాహార శాల, వేదకేంద్రం దివ్యాంగులకుకూడా అందుబాటులోకి తెస్తున్నారు ■

పెరుగుతున్న భారత్ పాస్ పోర్ట్ ప్రాభవం

'సంస్కరించు-ఆచరించు-మార్చు' అనే మంత్రాన్ని అనుసరించి భారత పాస్ పోర్ట్ గౌరవం పెరుగుతోంది. అది కోట్లాది భారతీయ పౌరుల జీవితాలను మార్చేసింది.

మారుతున్న అంతర్జాతీయ బలాల మధ్య భారతదేశ ప్రాధాన్యం చాలా పెరిగింది. అదేవిధంగాభారతపాస్‌పోర్ట్‌బలంకూడా పెరిగింది. గడిచిన ఆరేళ్లలో ప్రభుత్వం అనేక మార్పులకు, సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. కొన్ని కీలక నిర్ణయాలు సత్ఫలితాలనిచ్చాయి. దీంతో అనేక అంతర్జాతీయ అంశాలలో భారత్ స్థానం చెప్పుకోదగినంత పైకి ఎదిగింది. విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ వారి పాస్ పోర్ట్ సేవ పథకం ఒక లక్ష్య సాధన దిశలో నేషనల్ ఈ-గవర్నెన్స్ ప్లాన్ కింద చేపట్టిన కార్యక్రమం ఇది. పాస్ పోర్టుల జారీ అన్నది పౌరులకోసం విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ చేపట్టిన అత్యంత విజయవంతమైన కార్యకలాపాలలో ఒకటి. 2019లోనే ఈ మంత్రిత్వశాఖ కోటికి పైగా పాస్ పోర్టులు జారీచేసింది. సామర్థ్యం పెరగటం వలన కోవిడ్ కు ముందు వరకూ సగటున నెలకు 10 లక్షలు జారీ చేస్తూ వచ్చింది. భద్రత పెంచటంలో భాగంగా జాతీయ పుష్పమైన కమలం బొమ్మను పాస్ పోర్టుల మీద ముద్రిస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇలా అన్నారు. "విదేశాల్లో నివసించే వారికి, తరచు విదేశాలకు వెళ్ళేవారికి భారత పాస్ పోర్ట్ కి నేడు ఉన్న గౌరవమేంటో తెలుసు. అంతకు ముందు వాళ్లకు భారత పాస్ పోర్ట్ బలం అంతగా తెలియదనుకుంటా".

పరివర్తన పూర్వకమైన మార్పు

- టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ భాగస్వామ్యంతో పాస్ పోర్ట్ సేవా ప్రాజెక్ట్ ప్రజలకు పాస్ పోర్ట్ సేవా కేంద్రాల ద్వారా నాణ్యమైన సేవలందిస్తోంది.

- పాస్ పోర్ట్ జారీ ప్రక్రియను విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ సులభతరం చేసింది. దరఖాస్తు చేసుకోవటం, పత్రాల సమర్పణకు అపాయింట్ మెంట్ తీసుకోవటం కూడా ఆన్ లైన్ లో జరిగేట్టు చేసింది.
- పాస్ పోర్ట్ దరఖాస్తుదారుడు ఇప్పుడు ప్రపంచంలో ఎక్కడినుంచైనా దరఖాస్తు చేసుకోవచ్చు. చిరునామాలో పోలీస్ ధ్రువీకరణ జరుగుతుంది. అదే చిరునామాకు పాస్ పోర్ట్ అందుతుంది.
- 2018 లో ఎమ్ పాస్ పోర్ట్ సేవా మొబైల్ యాప్ ప్రారంభించారు. దీనిలో దరఖాస్తు చేసుకోవటం, డబ్బు చెల్లించటం, అపాయింట్ మెంట్ నిర్ణయించుకోవటం పూర్తవుతాయి. పాస్ పోర్ట్ సంబంధమైన పి.ఎస్.కె, పి.ఒ.పి.ఎస్.కె ప్రదేశం, ఫీజు, దరఖాస్తు సమర్పించే విధానం, ఏ స్థాయిలో ఉన్నదో తెలుసుకోవటం కూడా స్మార్ట్ ఫోన్ లో సాధ్యమవుతుంది.
- ప్రస్తుత విధానంలో దరఖాస్తుదారుడు పాస్ పోర్ట్ సంబంధ సేవలకోసం అందుబాటులో ఉన్న ఐదు సమీప తేదీలనుంచి అపాయింట్ మెంట్ కు ఎంచుకోవచ్చు, మార్చుకోవచ్చు.
- నకిలీ పాస్ పోర్టులకు అడ్డుకట్టవేసేందుకు భద్రత పరమైన జాగ్రత్తలలో భాగంగా జాతీయ చిహ్నమైన కమలాన్ని పాస్ పోర్ట్ మీద ముద్రించారు.
- విదేశాల్లోని భారత కార్యక్రమాల కేంద్రాలను పాస్ పోర్ట్ సేవ్ కార్యక్రమం కోసం వాడుకోవాలని ప్రభుత్వం

పెరుగుతున్న అంతర్జాతీయ పలుకుబడి

సులభతర ప్రయాణం:

- సులభతర ప్రయాణ విధానాలకు ఇచ్చే హెన్లే పాస్ పోర్ట్ సూచిలో 2019వ సంవత్సరానికి భారత్ ఒక స్థానం మెరుగుపడి 80వ స్థానానికి చేరింది. నిరుడు 81లోను, 2015 లో 88 లోను ఉంది. అప్పుడే మొదటిసారిగా ఈ-వీసా ప్రవేశపెట్టారు. ప్రపంచ పాస్ పోర్ట్ సూచీలో భారత్ 48వ స్థానంలో ఉంది. 2019లో అది 71 లో ఉండేది.

వ్యాపార నిర్వహణ సులభతరం:

- వ్యాపార నిర్వహణ సులభతరం చేయటం మీద 2020లో ప్రపంచ బ్యాంక్ వార్షిక నివేదిక ప్రకారం భారతదేశం 190 దేశాల్లో 63వ ర్యాంకులో ఉంది. ఈ ఏడాది 13 స్థానాలు పైకి ఎగబాకింది.

ప్రపంచ డిజిటల్ పోటీతత్వం:

- జ్ఞానం, భవిష్యత్ లో కొత్త సాంకేతిక పరిజ్ఞానాల అన్వేషణ కోసం సంసిద్ధత మెరుగుపడి భారత్ 4 స్థానాలు దూకి 44వ స్థానం చేరుకోగలిగింది. ప్రపంచ డిజిటల్ పోటీతత్వపు ర్యాంకింగ్-2019 నివేదిక డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుకోవటంలో 63 దేశాల సామర్థ్యాన్ని లెక్కగట్టింది. వ్యాపారంలో పాలనలో, సమాజంలో మార్పుకు ఇదే కీలమైన అంశం అన్నదే దాని ఉద్దేశం.

ప్రపంచ నవకల్పనల సూచీ:

- అభివృద్ధికి మూలం నవకల్పనలు. భారతప్రభుత్వానికి మార్గదర్శనం చేసే సూత్రం కూడా ఇదే.131 ఆర్థిక వ్యవస్థల్లో ప్రపంచ నవకల్పనల సూచిలో భారత్ స్థానం 48. 2019 తరువాత 4 స్థానాలు మెరుగైంది. మధ్య, దక్షిణాసియా నవకల్పనల రాంకింగ్ జాబితాలో భారత్ అగ్ర స్థానంలో ఉంది.

ప్రపంచ పోటీతత్వ రాంకింగ్ :

- ఆసియా పసిఫిక్ ప్రాంతంతోబాటు అంతర్జాతీయంగా కూడా ఎదుగుతున్న శక్తిగా ఉన్న భారత్ కు మేనేజ్ మెంట్ డెవలప్ మెంట్ సంస్థ ప్రపంచ పోటీ తత్వ సూచిలో 43వ ర్యాంకు ఇచ్చింది. అది 2017లో 45, 2018లో 44, 2019లో 43 అయింది.

ప్రపంచ ఇంధన పరిణామ సూచీ:

- ప్రపంచ ఇంధన పరిణామ సూచీలో భారత్ 2020 లో ఆర్థికాభివృద్ధి, ఇంధన భద్రత, పర్యావరణ సుస్థిరత లాంటి అన్ని అంశాలలో మెరుగుపడి రెండు స్థానాలు ఎదిగి 74వ ర్యాంకుకు చేరింది.పునరుత్పాదక ఇంధన కార్యక్రమాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేయటం వల్లనే భారత్ లో ఈ పురోగతి కనిపించినట్టు ప్రపంచ ఆర్థిక వేదిక పేర్కొంది. భారత పునరుత్పాదక ఇంధనం 2027 నాటికి 275 గిగావాట్ కాబోతోంది.

ఎడెల్మన్ ట్రస్ట్ భారమితి:

- అమెరికాలోని స్వతంత్ర పిఆర్ సంస్థ నిర్వహించిన ఎడెల్మన్ ట్రస్ట్ భారమితి ప్రభుత్వం పట్ల ప్రజల నమ్మకాన్ని లెక్కించింది. భారత్ కు రెండో స్థానం దక్కింది. 2020 జనవరి నుంచి ప్రభుత్వం మీద నమ్మకం స్థాయి 7% పెరిగింది. భారత్ లాంటి అతికొద్ది దేశాలే నమ్మకంలో రెండంకెల ఎదుగుదల చాటుకున్నాయి.ఏళ్ళతరబడి సాగుతున్న ఎదుగుదలే అందుకు కారణం. చైనా లాంటి దేశాల్లో నమ్మకం ఎక్కువగా ఉన్నా, వేగంగా కోల్పోయాయి.

ప్రపంచ వినియోగదారు విశ్వాసం:

- 2020 ప్రపంచ వినియోగదారు విశ్వాసంలో భారతదేశానిది రెండో స్థానం. నీల్సన్ సర్వే ప్రకారం వినియోగదారు విశ్వాసంలో భారత్ అత్యుత్తమం. వరుసగా రెండేళ్ళపాటు ప్రథమ స్థానంలో ఉంది.

ప్రపంచ తుపాకిశక్తి రాంకింగ్:

- వార్షిక సమీక్ష 2020 లో భారత్ 138 దేశాలలో 4వ ర్యాంకు సాధించుకుంది. అమెరికా, రష్యా, చైనా తరువాత స్థానం భారత్ దే.

వాతావరణ మార్పు పనితీరు సూచిక:

- మొదటి సారిగా భారత్ ఈ ఏడాది వాతావరణ మార్పు పనితీరు సూచికలో మొదటి పది దేశాల్లో చేరింది. దేశంలో కర్బన్ ఉద్గారాలు తగ్గించటానికి చేసిన కృషివల్లనే ఇది సాధ్యమైంది. మరోవైపు అమెరికా మొదటిసారిగా దారుణమైన పనితీరు కనబరచిన దేశాల్లోకి వెళ్ళిపోయింది.

గత ఐదేళ్ళలో బలపడిన భారత పాస్ పోర్ట్: ప్రపంచ సూచిలో 77(2015) నుంచి 67 (2019) ర్యాంకుకు ఎదుగుదల

- భారత సంతతి విదేశీయులు కూడా ఈ-వీసా అందుకోవచ్చు. ఇది 166 దేశాల్లోని వారికి అందుబాటులో ఉంటుంది.
- విదేశాల్లోని అన్ని దౌత్యకార్యాలయాలను, రాయబార కార్యాలయాలను పి.ఎస్.పి తో అనుసంధానించి సమీకృతం చేయాలని మంత్రిత్వ శాఖ ప్రతిపాదించింది
- పి.ఎస్.కె లు లేని లోక్ సభ నియోజకవర్గాల్లో పి.ఒ.పి.ఎస్.కె లు ప్రారంభించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది.

నవతరం పాస్ పోర్ట్

- అత్యాధునిక భద్రత లక్షణాలతో కొత్త పాస్ పోర్ట్ పుస్తకాలు తయారుచేస్తూ విదేశాంగ శాఖ ఈ-పాస్ పోర్టులు రూపొందిస్తోంది.
- చిప్స్ వాడుతూ 20 వేల అధికారిక, దౌత్యపరమైన ఈ-పాస్ పోర్టులు ఇచ్చాక పౌరులందరికీ ఈ-పాస్ పోర్ట్ ఇచ్చే యోచన ఉంది.
- దీనివలన నకిలీ పాస్ పోర్ట్ తయారీ కష్టమవుతుంది. అంతర్జాతీయ ప్రయాణీకుల ఇమ్మిగ్రేషన్ ప్రక్రియ వేగవంతమవుతుంది.
- వీసాల జారీ ప్రక్రియను హేతుబద్ధం, సరళీకృతం చేయటం ఒక నిరంతర ప్రక్రియ. భారత సంతతికి చెందిన విదేశీయులు విదేశీ భారత పౌరుల (ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా) కార్డు పథకాన్ని వాడుకోవచ్చు.
- ఈ పథకం కింద ఒసిఐ కార్డుదారులు భారత్ కు ఏ కారణంతోనైనా జీవిత కాలం వస్తూ పోతూ ఉండవచ్చు.
- అదే విధంగా భారత సంతతికి చెందిన విదేశీయులు పలువిడతలు భారత్ కు వచ్చిపోవటానికి ఐదేళ్లకు కూడా తీసుకోవచ్చు.

ఆలోచిస్తోంది.

- తత్కాల్ పథకం కింద పాస్ పోర్ట్ కు దరఖాస్తు చేసుకునేవారు గెజిటెడ్ అధికారినుంచి ధ్రువపత్రం తీసుకోనక్కర్లేదు.
- మైనర్లు, తల్లిదండ్రుల్లో ఒక్కరే ఉన్న దరఖాస్తుదారులు, విడిపోయిన లేదా విడాకులు తీసుకున్నవారు సమర్పించాల్సిన డాక్యుమెంట్లను తగ్గించి పాస్ పోర్ట్ జారీ ప్రక్రియను ప్రభుత్వం సులభతరం చేసింది.
- పాస్ పోర్టులకు సంబంధించి ప్రపంచంలో అత్యంత శక్తిమంతమైన పాస్ పోర్ట్ సూచీ 2020 లో భారత్ కు 84వ ర్యాంకు దక్కింది. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా 58 దేశాలకు వీసా లేకుండా ప్రవేశం లభిస్తుంది. ■

వేగంగా మౌలిక వసతుల ఎదుగుదల

మౌలిక వసతులు పెరగటంతో దేశంలో చిన్న పట్టణాలు, గ్రామాలు సైతం అభివృద్ధి వైపు సాగుతున్నాయి. ఒకవైపు జాతీయ రహదారులు, మెరుగైన రోడ్లు సుదూర ప్రాంతాలను కూడా కలుపుతుండగా మరోవైపు మెట్రో రైల్ నెట్ వర్క్ 27 నగరాల్లో అందుబాటులోకి వచ్చింది. ఇది గత ఆరేళ్లలో రెట్టింపయింది. నేషనల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పైప్ లైన్ ప్రాజెక్టుకు 100 లక్షల కోట్లు రాబోతున్నాయి. దీనికి తోడు దేశానికి ఈ-హైవేలు రాబోతున్నాయి. ఢిల్లీ-మీరట్ మధ్య 14 వరుసల ఎక్స్ ప్రెస్ వే వస్తోంది. ఇది కచ్చితంగా అభివృద్ధికి ప్రేరణ అవుతుంది. దేశవ్యాప్తంగా లక్షలాది మందికి ఉపాధి కలుగుతుంది.

14.2 కిలో మీటర్ల జోజి-లా సొరంగం, 1100 కిలో మీటర్ల జాతీయ రహదారి, 1000 కిలో మీటర్ల మెట్రో కారిడార్ బహువిధ రవాణా అనుసంధానాన్ని ప్రోత్సహిస్తాయి.

“మనం కొత్త శతాబ్దం కోసం బహువిధ రవాణా అనుసంధానపు మౌలిక సదుపాయాల దిశగా కదులుతున్నాం. ఇదొక కొత్త కోణాన్నిస్తుంది. ఒక పెద్ద కలతో ఈకార్యక్రమం మొదలుపెట్టాం.అవరోధాలు తొలగించుకోవటం ద్వారా ఈ వ్యవస్థలన్నిటికీ మనం కొత్త బలం ఇస్తామని నమ్ముతున్నాను”

ప్రధాని నరేంద్ర మోదీ.

వేగవంతంగా అభివృద్ధి

- 2014 వరకు ఉన్న 225 కిలో మీటర్ల మెట్రో రైల్ నెట్ వర్క్ తో పోల్చుకునప్పుడు గత ఆరేళ్లలోనే 450 కిలో మీటర్లకు ఎదిగాం.
- అమృత్ పథకం నగరాల్లో నీటి సరఫరా, మురుగునీటి పారుదల, రవాణా వంటి ప్రాథమిక సౌకర్యాల కల్పన మీద దృష్టి పెడుతుంది. దీనివల్ల ప్రజల జీవన నాణ్యత పెరుగుతుంది.
- ఆరేళ్లలో 667 కిలోమీటర్ల రోడ్లను జాతీయ రహదారులకు అనుసంధానం చేశారు. ఇది 76% పెరుగుదల, 2014లో జాతీయ రహదారుల అనుసంధాన నెట్ వర్క్ 881 కిలో మీటర్లు కాగా, ఇప్పుడది 1547 కిలో మీటర్లకు పెరిగింది.
- ఉత్తరప్రదేశ్ లో 500 కిలోమీటర్ల రోడ్ల కోసం రూ. 7,500 కోట్లతో జాతీయ రహదారుల ప్రాజెక్టుకు 2020 నవంబర్ లో శ్రీకారం చుట్టారు

మెరుగైన భవిత కోసం కొత్త ఆశ

- 2020-2025 మధ్య భారత్ కు నేషనల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పైప్ లైన్ ప్రాజెక్ట్ కింద రూ, 111 లక్షలకోట్లు అవసరమవుతాయి.
- 2025 నాటికి 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. రూ.133.28 కోట్ల విలువచేసే 7,398 ప్రాజెక్టులు ప్రభుత్వం తన డాష్ బోర్డ్ లో ప్రకటించింది.
- ప్రభుత్వం ఢిల్లీ-ముంబయ్ ఎక్స్ ప్రెస్ హైవేని ఈ-హైవేగా అభివృద్ధి చేయటానికి కృషి చేస్తోంది.
- సాగరమాల పథకం కింద 8 లక్షల కోట్ల విలువ చేసే 415 ప్రాజెక్టులను రవాణా రంగ అభివృద్ధికోసం గుర్తించారు. దీనికింద 108 కొత్త జల రహదారులను ప్రకటించారు.

పురాతన చట్టాల సాలెగూడునుంచి విముక్తి

పారదర్శకతతోకూడిన బాధ్యతపై దృష్టి పెట్టడంవల్ల దేశవ్యాప్తంగా పని సంస్కృతిలో మార్పులు వస్తున్నాయి. ఎంతో కాలంగా వున్న పురాతన చట్టాలను తొలగించి నూతన చట్టాలను తయారు చేసుకోవడంద్వారా ఈ విజయాన్ని సాధించాం. ప్రజల జీవనం సులభతరం చేయడానికే ఈ పని చేశాం. నూతన భారతదేశ సాధనకోసం ప్రభుత్వ యంత్రాంగమీద తక్కువగా ఆధారపడే పారదర్శకత వాతావరణాన్ని అభివృద్ధి చేస్తున్నామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇందుకోసం నిబంధనల్ని సులభతరం చేయడం జరిగిందని అవసరమైన చట్టాలను సవరించడం జరిగిందని, తొలగించాల్సిన అవసరం వచ్చిన చోట చట్టాల్ని తొలగించామని ప్రధాని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టుకు చెందిన ఇ కమిటీ అనేది ఇ- చలానా, వర్చువల్ కోర్టులద్వారా ప్రజల ముంగిటనే న్యాయాన్ని అందిస్తోంది.

పురాత చట్టాల తొలగింపు

- 66 సంవత్సరాలుగా పాలన అందించిన ప్రభుత్వాలు కేవలం 1, 301 పురాతన, పనికిరాని చట్టాలను మాత్రమే తొలగించగలిగాయి. ప్రస్తుత ప్రభుత్వం ఈ ఆరేళ్లలో 1, 500 కుపైగా పురాతన చట్టాలను తొలిగించింది.
- జమ్ము కశ్మీరుకు ప్రత్యేక ప్రతిపత్తిని కలిగించే రాజ్యాంగ అధికరణలు 370, 35Aను రద్దు చేయడం జరిగింది. దేశవ్యాప్తంగా కొంతమంది ఆందోళనలు చేపట్టినప్పటికీ పౌర సత్వ సవరణ చట్టాన్ని 2020, జనవరి 10నుంచి అమల్లోకి తేవడం జరిగింది.
- దేశంలోని 16, 845 జిల్లా, సబార్డినేట్ కోర్టుల్లో కంప్యూటీకరణ చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టును అమలు చేయడంకోసం ప్రభుత్వం రూ. 1, 459.52 కోట్లను విడుదల చేసింది. ఈ ప్రాజెక్టుకు జులై 2015లో ఆమోదం లభించింది.
- ఈ ఏడాది మార్చి23న లాక్ డౌన్ విదించిన తర్వాత 15వేలకు పైగా కోర్టు వ్యవహారాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సుప్రీంకోర్టు వినడం జరిగింది. ఉన్నత న్యాయస్థానం వంద రోజుల పాటు వర్చువల్ కోర్టును నిర్వహించి ఇంతవరకూ 4, 300 కేసులను పరిష్కరించింది. 1,022 ధర్మాసనాలను ఏర్పాటు చేసి వాటిద్వారా కేసులను పరిష్కరించింది. వర్చువల్ కోర్టుల ద్వారా 50 వేల మంది న్యాయవాదులు తమ వాదనల్ని వినిపించారు.
- జూన్ 2020నుంచి అక్టోబర్ 2020 వరకూ 27 ఎలక్ట్రానిక్ లోక్ అదాలత్ లను నిర్వహించారు. 15 రాష్ట్రాలకు సంబంధించిన 4. 83 లక్షల కేసులు కోర్టుల ముందుకు రాగా వీటిలో 2.51 లక్షల కేసులను పరిష్కరించి తద్వారా రూ. 1, 409 కోట్ల చెల్లింపులు జరిగేలా చూశారు.

నూతన చట్టాలు

- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వాదనలు వినిపించడం ఎలాగో తెలియజేయడానికిగాను న్యాయవాదులకు శిక్షణ ఇప్పించాలని సుప్రీంకోర్టు ఎలక్ట్రానిక్ కమిటీ నిర్ణయించింది. దీనికి అనుగుణంగా ఎలక్ట్రానిక్ పద్ధతిలో కేసులను ఫైల్ చేయడం, వర్చువల్ కోర్టుల్లో వాదనలు చేయడంపై న్యాయవాదులకు శిక్షణ ఇస్తారు.
- పనికిరాని పురాతన కాల చట్టాలను తొలగించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఆదర్శంగా తీసుకుంది. వందేళ్లకుపైగా చరిత్ర కలిగిన పనికిరాని చట్టాల గురించి ప్రతిపాదనను తయారు చేయడంపై యూపీ ప్రభుత్వం ప్రకటన చేసింది.
- సుప్రీంకోర్టుకు చెందిన ఎలక్ట్రానిక్ కమిటీ ఛైర్మన్ డి.వై చంద్రచూడ్ మద్రాసు హైకోర్టుకు సంబంధించిన ఎలక్ట్రానిక్ కోర్టును వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన దేశంలోని ప్రతి కోర్టులో ఎలక్ట్రానిక్ సేవల కేంద్రాన్ని ప్రారంభించే బాధ్యతను ఇ కమిటీ తీసుకున్నదని అన్నారు.
- ఇ- కోర్టు ప్రాజెక్టు కింద 2, 927 కోర్టులను అత్యధిక వేగం కలిగిన వైడ్ ఏరియా నెట్ వర్కుద్వారా కలుపుతారు.మిగతా కోర్టుల్లో కూడా దీనికి సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి.
- దేశంలో ఇ కోర్టుల సంఖ్య పెంచడం జరుగుతోంది. ఢిల్లీలో, మహారాష్ట్రలలో రెండు వర్చువల్ కోర్టులు పని చేస్తున్నాయి.హర్యానా, తమిళనాడు, కర్నాటక, కేరళ, అస్సాం రాష్ట్రాల్లో రాష్ట్రానికి ఒకటి వంతును వర్చువల్ కోర్టులు పని చేస్తున్నాయి. ఇవి 30 లక్షలకుపైగా కేసులను పరిష్కరించాయి. ■



ఒకే దేశం
ఒకే రేషను కార్డు
ఒకే పరీక్ష
ఒకే ఎన్నిక

నరేంద్రమోడీ ప్రభుత్వం 2014లో స్వీయ ధృవపత్రాల నిబంధనలు స్వీకరించినప్పుడే దేశంలో పౌరుల సాధికారత ప్రారంభమైంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి తన ప్రసంగంలో ఇలాంటి విషయాన్నే ప్రస్తావించారు. జూనియర్ స్థాయి పోస్టుల నియామకం కోసం వ్యక్తిత్వ అంచనా పరీక్షలు అవసరం లేదని అందుకే ఇంటర్వ్యూల నిర్వహణ రద్దు చేస్తున్నట్లు తెలిపారు. పేదల అవసరాలు, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఒకే దేశం, ఒకే రేషన్‌కార్డు అనే నిర్ణయం తీసుకున్నారు. ఒకే దేశం ఒకే పన్ను అనేది ఇప్పటికే అమలులో ఉంది. ఇక ఒకే దేశం, ఒకే ఎన్నిక అనే పిలుపుతో ప్రభుత్వం పేదల సంక్షేమానికి బాటలు వేస్తోంది. ఎన్నికలు తరచూ జరుగుతుంటే ఎంతో డబ్బు వృధా అవుతుందని, దేశమంతా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడంతో చాలా డబ్బు ఆదా అవుతుందని దాన్ని పేద ప్రజల సంక్షేమానికి వినియోగించవచ్చనే యోచనలో ఉన్నారు.

సిటిజన్ ఫ్రెండ్లీ గవర్నెన్స్ (పౌర హిత పాలన)

- గెజిటెడ్ ఆఫీసర్ల సంతకాలతో ఉన్న డాక్యుమెంట్లకు బదులుగా దరఖాస్తుదారుల నుంచి ఫోటోలు, ఐడి ప్రూఫ్‌లు, జనన ధృవీకరణ పత్రం, మార్కుల పత్రాలు వంటి స్వీయ ధృవీకరణ పత్రాలను స్వీకరించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.
- సాంకేతికేతర ఉద్యోగాలైన బి మరియు సి గ్రూప్ ఉద్యోగాల కోసం అభ్యర్థులను షార్ట్ లిస్ట్ చేయడానికిగాను నేషనల్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ (ఎన్ ఆర్ ఎ)నిర్వహించే కామన్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సి ఈ టి) ఏర్పాటుకి ప్రభుత్వం ఆమోదం తెలిపింది.
- గ్రూప్ బి (నాన్ గెజిటెడ్)లో జూనియర్ స్థాయి ఉద్యోగాలకు ఇంటర్వ్యూలను నిలిపివేయాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. గ్రూప్ సి, గ్రూప్ డి (వీటిని ఇప్పుడు గ్రూప్ సి గా తిరిగి వర్గీకరించారు) అన్నీ ఇప్పుడు సమానమైన పోస్టుల జాబితాకి చేరుకున్నాయి.
- రేషన్ కార్డులు కలిగిన NFSA పరిధిలోని లబ్ధిదారులు దేశంలో ఎక్కడి నుండి అయినా తమ అర్హతను బట్టి లబ్ధి పొందేవిధంగా ఒక దేశం, ఒకే రేషన్ కార్డు(వన్ నేషన్, వన్ రేషన్ కార్డ్ (ONORC)) అవకాశం కల్పిస్తుంది.

ఉజ్వల భవిష్యత్ కోసం సన్నద్ధం

- పేద అభ్యర్థులకు ఎంతో ఉపశమనం కలిగించే ఎన్ ఆర్ ఎ మహిళా అభ్యర్థులకు కూడా చాలా ఉపయోగకరంగా ఉంది.
- గ్రామీణ ప్రాంత అభ్యర్థులకు ఇది అద్భుత అవకాశం. పరీక్షా ఫలితాలు ప్రకటించిన రోజు నుంచి 3 ఏళ్ళపాటు సిఇటి స్కోర్ ఎలాంటి అడ్డంకి లేకుండా చెల్లుబాటు అవుతుంది.
- ఒక దేశం, ఒకే రేషన్ కార్డ్ అనేది 2020 ఆగస్ట్ 1 నుండి 24 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో సజావుగా ప్రారంభించారు. దీని ద్వారా సుమారు 65 కోట్ల మంది లబ్ధిదారులు ప్రయోజనంపొందుతున్నారు. ఇది మొత్తం ఎన్ ఎఫ్ ఎస్ ఏ జనాభాలో 80% ఉంటుంది.
- ఒక దేశం, ఒకే ఎన్నిక అనేది కేవలం చర్చనీయాంశమైన విషయం మాత్రమే కాదు, ఇది భారతదేశానికి అవసరమైన విషయం అని ప్రధానమంత్రి అన్నారు. భారతదేశంలో కొద్ది నెలల వ్యవధిలో తరచూ ఎన్నికలు జరుగుతుంటాయని ఇవి అభివృద్ధిపై ప్రభావం చూపిస్తాయని అందుకే దేశమంతా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు. ■



సంపూర్ణ విలీనం జమ్ము కశ్మీర్

ఇప్పుడు పుల్వామా దేశంలోనే పెన్సిల్ తయారీ కేంద్రంగా ప్రసిద్ధి చెందింది. బైట ప్రాంతాలకు చెందినవారు కూడా ఇప్పుడు జమ్ము కశ్మీర్‌లో స్థలాలను కొనుగోలు చేయవచ్చు. ఇప్పుడు బైట ప్రాంతాలవారిని వివాహం చేసుకోవడంవల్ల జమ్ము కశ్మీర్ మహిళలు తమ ఆస్తిహక్కును కోల్పోవడం లేదు. ప్రభుత్వం చేపట్టిన పలు ఉద్యోగ ఉపాధి పథకాల కారణంగా... నూతనంగా ఏర్పడిన కేంద్ర పాలిత ప్రాంతాలు జమ్ము కశ్మీర్, లద్దాఖ్ లకు అండగా నిలుస్తున్నాయి. అవి నూతన అభివృద్ధి పథంలో అడుగు పెట్టడంద్వారా ఇంతకాలంవాటిపైన వున్న ఉగ్రవాద ప్రాంతాలనే ముద్రను తొలగించుకుంటున్నాయి.

జమ్ము కశ్మీర్ లో అధికరణాలు 370, 35Aలను రద్దు చేయడంవల్ల ఆ ప్రాంతం రాజకీయంగానే కాదు, సామాజికంగా, సాంస్కృతికంగా, ఆర్థికంగా భారతదేశంలో పూర్తిస్థాయిలో విలీనమైంది. ఒక ఏడాది క్రితం జమ్ముకశ్మీర్ ప్రాంతం రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా మారిపోయిన సంగతి తెలిసిందే.జమ్ము కశ్మీర్, లద్దాఖ్ కేంద్రపాలితప్రాంతాలు అవతరించాయి. గతంలో ఈ ప్రాంతంలో పలు చట్టాలు అమలయ్యేవి కావు. అవి బాల్యవివాహాల వివారణ చట్టం, అందరికీ విద్య, భూమి కొనుగోలు చట్టం, బహుళ వైకల్యాల చట్టం, సీనియర్ సిటిజన్స్ చట్టం, గిరిజనుల సాధికారతకోసం ఏర్పాటు చేసిన చట్టాలు, మైనారిటీల జాతీయ కమిషన్, ఉపాధ్యాయ విద్య జాతీయ కమిషన్...ఇలా పలు చట్టాలు, సంస్థల కార్యకలాపాలు జమ్ముకశ్మీర్ కు వర్తించేవి కావు. కారణం అధికరణం 370. అధికరణం 370 రద్దయిన తర్వాత జమ్ముకశ్మీర్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రాజెక్టులు చేపట్టడం జరిగింది. అవి ఆ ప్రాంత ప్రజలను సాధికారులను చేయడమే కాకుండా ఆ ప్రాంత సౌభాగ్యానికి దోహదం చేస్తున్నాయి. .

భూతల స్వర్గమైన జమ్ముకశ్మీర్లో నూతన ఉషోదయం

- చాలాకాలంపాటు కొనసాగిన అన్యాయమైన రాష్ట్ర చట్టాలను తొలగించడంగానీ, మరికొన్నిటిలో సంస్కరణలు చేయడంగానీ జరిగింది. జమ్ము కశ్మీర్ ప్రాంతంలోని ఎస్సీలు, ఎస్టీలకు, అటవీప్రాంత ప్రజలకు, చిన్నారులకు, వృద్ధులకు అండగా నిలిచేలా ప్రస్తుతం 170 కేంద్ర చట్టాలు వర్తిస్తున్నాయి.
- లఖ్నాపూర్ టోల్ ను రద్దు చేయడం జరిగింది. ఒకే దేశం, ఒకే పన్ను అనే విధానాన్ని అమలు చేస్తున్నాం.
- ప్రజల ప్రయోజనాలను రక్షించడానికిగాను నివాస చట్టాన్ని అమలు చేయడం జరుగుతోంది. పశ్చిమ పాకిస్థాన్ శరణార్థులు, గూర్ఖాలు, పారిశుద్ధ్య కార్మికులు, ఇతర ప్రాంతాలవారిని వివాహం చేసుకున్న జమ్ము కశ్మీర్ మహిళలు..ఇలా అనేక మంది ప్రజలు ఇంతకాలం వివక్ష ఎదుర్కొన్నారు. పర్మినెంట్ రెసిడెంట్ సర్టిఫికెట్ కలిగిన

వీరందరూ ఇప్పుడు డొమిసైల్ సర్టిఫికెట్ కు అర్హత పొందారు.

- మాజీ మంత్రులకు ఇచ్చిన అనవసర సదుపాయాలను తొలగించాం. రాజకీయ నాయకులకు ఇచ్చే పింఛన్ పై పరిమితిని విధించడం జరిగింది.
- పలు చట్టాలను సవరించడం కారణంగా దేశంలోని ఇతర ప్రాంతాలవారు జమ్ము కశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలో స్థలాలను కొనుగోలు చేయడానికి మార్గం సుగమం అయింది. అధికరణలు 370, 35 ఏ రద్దు చేయడంవల్ల ఇది సాధ్యమైంది.
- సౌభాగ్య పేరు మీద అమలు చేసిన ప్రధానమైన పథకాల అమలు నూటికి నూరుశాతం విజయమైంది. దీనిద్వారా 3, 87, 501 లబ్ధిదారులకు మేలు జరిగింది.
- పిఎం ఉజ్వల యోజన కింద 12, 60, 685 లబ్ధిదారులకు మేలు జరిగింది. ఉజాలా పథకం కింద 15, 90, 873మంది లబ్ధిదారులకు ప్రయోజనంచేకూరింది.
- జమ్ములో చేపట్టిన మిషన్ ఇంద్రధనుష్ కారణంగా 1, 353 పిల్లలకు, 381 గర్భిణీలకు టీకాలు ఇవ్వడం జరిగింది.
- బారాముల్లా, కుప్వారాలలో జివిస్ ఏ కింద చేపట్టిన మిషన్ ఇంద్రధనుష్ కారణంగా 2, 259 మంది పిల్లలకు, 320 మంది మహిళలకు టీకాలు ఇవ్వడం జరిగింది.

కేంద్ర హోంశాఖ గణాంకాల ప్రకారం జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదుల కార్యకలాపాలు 35శాతం తగ్గుముఖం పట్టాయి. 2018లో 257 మంది 2019లో 157మంది ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ ఏడాది సెప్టెంబర్ వరకూ 180 మంది ఉగ్రవాదులు హతమయ్యారు.

- స్వచ్ఛ భారత్ కార్యక్రమం అమలు ద్వారా జమ్ముకశ్మీర్ ముందడుగు వేసింది. నూటికి నూరుశాతం ఓడిఎఫ్ గా గుర్తించడం జరిగింది.
- ఒక ఏడాదిలో పింఛన్ లబ్ధిదారుల సంఖ్య 7, 42, 781కు పెరిగింది. రాష్ట్ర పరిధిలోని ఐఎస్ ఎస్ ఎస్ పథకం, మైనారిటీ ప్రి మెట్రిక్ ఉపకారవేతనాలను 4, 76, 670 మంది లబ్ధిదారులకు అందజేయడం జరుగుతోంది.
- ఆయుష్మాన్ భారత్ పథకం కింద 11. 41 లక్షల గోల్డ్ కార్డులను ఇవ్వడం జరిగింది. తద్వారా 3, 48, 370 కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి.
- పిఎం కిసాన్ యోజన అమలులో జమ్ము కశ్మీర్ ముందు వరసలో వుంది. ఒక ఏడాదిలోనే 9.86 లక్షల లబ్ధిదారులకు పథకం వర్తింపు.
- భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోర్టులను దాటి నిర్వహణ విభాగం కిందకు వచ్చింది. 77 సబ్ రిజిస్ట్రార్లను నియమించడం జరిగింది. ఎలక్ట్రానిక్ స్టాంపింగ్ నిబంధనల్ని రూపొందించడం జరిగింది.
- విద్యుత్ విభాగంలో సంస్కరణల కారణంగా అది ఐదు కార్పొరేషన్లగా అవతరించి మునుపటి భారం లేకుండా పని చేస్తోంది.
- కశ్మీర్ కుంకుమ పువ్వుకు భౌగోళిక గుర్తింపు ట్యాగ్ లభించింది.

■

ప్రజల్లో ఉదయించిన నూతన ఆకాంక్షలు

- దేశంలో ఉత్పత్తి అవుతున్న పెన్సిల్ స్లాట్లలో 90శాతం పుల్వామా జిల్లా ఓఖూ గ్రామంలో తయారవుతున్నాయి. దాంతో ఇప్పుడు ఆగ్రామానికి పెన్సిల్ గ్రామంగా గుర్తింపు లభించింది.
- పిఎండిపి కింద చీనాబ్ నది మీద ప్రపంచంలోనే అత్యధిక ఎత్తయిన ప్రాంతంలో బ్రిడ్జి నిర్మించడం జరుగుతోంది. 467 మీటర్ల ఎత్తుమీద దీన్ని నిర్మిస్తారు.
- జమ్ము ఐఐటి తన స్వంత క్యాంపస్ నుంచి కార్యకలాపాలు ప్రారంభించింది. జమ్ము ఎయిమ్స్ పనులు ప్రారంభమయ్యాయి. మరో ఎయిమ్స్ పనులు కశ్మీర్ లో ప్రారంభం కానున్నాయి.
- హైడ్రో ప్రాజెక్టుల సంఖ్య పెరిగింది. వేయి మెగావాట్ల పాకల్ దల్ ప్రాజెక్ట్, 624 మెగావాట్ల కిరు ప్రాజెక్ట్ లకు సంబంధించిన కాంట్రాక్టుల కేటాయింపు పూర్తయింది.
- గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ ఉద్యోగాల కల్పన చేపట్టడం జరిగింది. పదివేల ఉద్యోగాల భర్తీకోసం ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఉద్యోగాల భర్తీకి సంబంధించి ప్రత్యేక నిబంధనలు చేయడం జరిగింది. మరో పాతిక వేల ఉద్యోగాల ప్రకటన త్వరలోనే వెలువడే అవకాశముంది.
- ప్రధాని తన మన్ కీ బాత్ కార్యక్రమంలో హిమాయత్ పథకాన్ని ప్రశంసించారు. శిక్షణ పొందడానికిగాను 74, 324 అభ్యర్థులకు ఆమోదం లభించింది. రెండేళ్లలో శిక్షణా కేంద్రాలు మూడింతలు పెరిగాయి.
- ప్రపంచ పెట్టుబడుల సదస్సు నిర్వహణ జరిగింది. రూ. 13, 600 కోట్ల విలువైన 168 ఎంఓయులపై సంతకాలు జరిగాయి. పరిశ్రమలకోసం 6వేల ఎకరాల ప్రభుత్వ భూములను గుర్తించడం జరిగింది. 37 పారిశ్రామిక ఎస్టేట్ల ఏర్పాటుకోసం భూముల కేటాయింపు జరిగింది.
- జమ్ము కశ్మీర్ లో మొదటిసారిగా బ్లాక్ అభివృద్ధి మండళ్లకు సంబంధించిన ఎన్నికలు నిర్వహించడం జరిగింది. 98.3 శాతం మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.
- ఆపిల్ పంటకు సంబంధించి ప్రత్యేకంగా మార్కెట్ చొరవ పథకాన్ని ప్రవేశపెట్టారు. నేరుగా నగదు చెల్లింపు విధానం ద్వారా గిట్టుబాటు ధరలను చెల్లించడం జరిగింది. కేంద్ర సేకరణ సంస్థ ద్వారా పంట సరఫరా జరిగింది.
- జమ్ముకశ్మీర్, లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాల్లో రూ. 520 కోట్ల ప్రత్యేక ప్యాకేజీకి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇది 2023-24 ఆర్థిక సంవత్సరంవరకూ అంటే ఐదేళ్లపాటు అమల్లో వుంటుంది.
- జమ్ము, శ్రీనగర్ ప్రాంతాల మధ్యన మెట్రో ఏర్పాటు కోసం డిపిఆర్ ను సిద్ధం చేయడం జరిగింది.

కుంకుమ పువ్వు దారిలో...

కుంకుమ పువ్వు పంట సాగులో జమ్ము కశ్మీర్లోని ఆ ప్రాంతం భారతదేశ సేఫ్రన్ బౌల్ గా ప్రసిద్ధి చెందింది. కుంకుమ పువ్వు పంటకు సంబంధించిన జాతీయ కార్యక్రమం చేపట్టిన అనేక చర్యల కారణంగా ఇప్పుడు ఆ పంటను ఈశాన్య రాష్ట్రమైన సిక్కింలో పండించడానికి ప్రయత్నాలు మొదలయ్యాయి.

వ్యవసాయ రంగంలో వైవిధ్యపరమైన జంట లక్ష్యాలను సాధించి రైతులకు రెట్టింపు ఆధాయం తెచ్చిపెట్టేందుకు ఆత్మనిర్భరభారత్ సాఫల్యత కోసం కుంకుమ పువ్వు సాగును దేశంలోని ఈశాన్య ప్రాంతానికి విస్తరింపచేస్తున్నారు.

గతంలో కుంకుమ పువ్వు ఉత్పత్తిని జమ్ముకాశ్మీర్ లోని పాంపూర్ ప్రాంతం వరకే పరిమితం చేస్తూ ఇతర ప్రాంతాల్లో సాగుని నియంత్రించారు. కుంకుమ పువ్వు పాత్రగా (సఫ్రాన్ బౌల్) పాంపర్ ప్రాంతం ప్రసిద్ధి చెందింది. బద్గమ్, శ్రీనగర్, కిష్ట్ వర్ ఇంకా కొన్ని ఇతర జిల్లాల్లో కుంకుమపువ్వు పంట పండిస్తున్నారు. విత్తనాల నుండి వచ్చిన మొక్కలను కాశ్మీర్ నుండి సిక్కిమ్‌కి రవాణా చేసేవారు. సిక్కిమ్ దక్షిణ ప్రాంతమైన యాంగ్‌యాంగ్‌లో దీని వాడకం ఎక్కువగా ఉంది.

భారతదేశం ప్రతీ సంవత్సరం సుమారు 6-7 టన్నుల కుంకుమపువ్వుని ఉత్పత్తి చేస్తుంది. కానీ దేశంలో దీని డిమాండ్ మాత్రం 100 టన్నులు ఉంది. దాంతో ఈ డిమాండ్‌ని దృష్టిలో పెట్టుకుని వైజ్ఞానిక సాంకేతిక మంత్రిత్వశాఖ (డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ) కుంకుమ పువ్వు సాగుని ఈశాన్య రాష్ట్రాలకు విస్తరింపజేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం సిక్కిం లో ప్రారంభమైంది. తర్వాత మేఘాలయ, అరుణాచల్‌ప్రదేశ్‌లో మొదలుపెట్టనున్నారు. ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో భౌగోళిక పరిస్థితులు, వాతావరణం పూర్తిగా కాశ్మీర్‌లో ఉన్నట్టుగానే ఉండడం విశేషం.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలోని నార్త్ ఈస్ట్ సెంటర్ ఫర్ టెక్నాలజీ అప్లికేషన్ అండ్ రీచ్ (NECTAR), సిక్కిం సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన వృక్ష ఉద్యానవన శాఖ సంయుక్తంగా కలిసి దక్షిణ సిక్కిం ప్రాంతమైన యాంగ్‌యాంగ్ గ్రామంలో కుంకుమ పువ్వు సాగుబడి చేపట్టారు.

యాంగ్‌యాంగ్ వ్యవసాయ భూమిలోని మట్టిని అందులో పిహెచ్ స్థాయిని తెలుసుకునేందుకు యూనివర్శిటీ డిపార్ట్‌మెంట్ వివిధ పరీక్షలు నిర్వహించింది. ఇది పూర్తిగా కాశ్మీర్‌లో కుంకుమ పువ్వు పండే భూమితో పోలి ఉన్నట్టు గుర్తించారు. దాంతో కాశ్మీర్ నుండి కుంకుమ పువ్వు విత్తనాలను, మొక్కలను సిక్కింలోని యాంగ్‌యాంగ్‌కి రవాణా చేశారు. అక్కడ కుంకుమ పువ్వు పంట పండించే రైతు యూనివర్శిటీ నిపుణుడితో కలిసి పంటను పర్యవేక్షిస్తుంటారు.

ఈ కుంకుమ పువ్వు మొక్కలను ఉపయోగించి సెప్టెంబర్, అక్టోబర్ నెలలో నాట్లు వేస్తారు. ఆ సమయంలో అయితే పువ్వు ఉత్పత్తిలో నాణ్యత బాగుంటుంది. కాశ్మీర్ లోని పాంపూర్ ప్రాంతంలో వాతావరణం, భౌగోళిక పరిస్థితులు సిక్కింలో పరిస్థితులు ఒకేలా ఉండడంతో యాంగ్‌యాంగ్‌లో కుంకుమ పువ్వు పంట నమూనా సాగుబడి విజయవంతమైంది. ■

ప్రయోజనాలు

- కుంకుమ పువ్వు ఉత్పత్తిని విస్తరించడం వల్ల భారతదేశ డిమాండ్‌కి అనుగుణంగా ఉత్పత్తి పెంచుకోవచ్చు. ఇది కుంకుమ పువ్వు దిగుమతులు తగ్గించడానికి తోడ్పడుతుంది.
- వ్యవసాయ రంగంలో విస్తరణ వల్ల ఈశాన్య ప్రాంత రైతుల అవకాశాలు మెరుగుపడతాయి.
- భారతదేశం ఏటా 6-7 టన్నుల కుంకుమ పువ్వు ఉత్పత్తి చేస్తుంది. కానీ దేశంలో డిమాండ్ మాత్రం 100 టన్నులు ఉంది.

భారతదేశ రక్షణ రంగంలో మొదటి వరసలో నిలిచి భద్రతనిస్తున్న బిఎస్ఎఫ్

సరిహద్దు భద్రతా దళం ఆవిర్భవించి 55 సంవత్సరాలు. ఈ సందర్భంగా బిఎస్ ఎఫ్ ఉత్సవాలు నిర్వహిస్తోంది. దేశ సరిహద్దులను కాపాడడంలో జాతికి సేవలందించడంలో బిఎస్ ఎఫ్ సేవలు కీలకం.

సరిహద్దు సైనికుని ప్రతిజ్ఞ

సరిహద్దు సైనికుని ఆయుధాలను అవమానించను. నా పక్కన నిలబడి ఉన్న కామ్రేడ్ ను వదిలి వెళ్ళను. ఒక్కడినే ఉన్నా, అందరితో కలిసున్నా, నా దేశం పవిత్రమైనవిగా, భావించే అన్నింటినీ రక్షించుకుంటాను .

సరిహద్దు భద్రతా ధళం (బి ఎస్ ఎఫ్) అనేది ఇండో- పాకిస్థాన్, ఇండో- బంగ్లాదేశ్ సరిహద్దులకు కాపాలా కాసే ఉన్నతశ్రేణి రక్షణా సిబ్బంది. 1965లో భారత్ పాకిస్థాన్ మధ్య జరిగిన యుద్ధం అనంతరం 1965 డిసెంబర్ 1వ తేదీన ఈ రక్షణా సిబ్బంది ఏర్పటు జరిగింది. ఇరు దేశాల మధ్య యుద్ధ సమయాల్లో అలాగే శాంతి వాతావరణంలో తమ వంతు బాధ్యతను విజయవంతంగా నిర్వర్తించే ఏకైక రక్షణా సిబ్బంది బి ఎస్ ఎఫ్. సరిహద్దుల్లో యుద్ధం ఉన్నా, శాంతి ఉన్నా, యుద్ధం శాంతి రెండూ లేకపోయినా అన్ని వేళలా అప్రమత్తంగా ఉంటూ దానికి అప్పగించిన ఎలాంటి పనినైనా సాధించడంలో సామార్థ్యాన్ని నిరూపించుకుంది.

సరిహద్దు ప్రాంతాల్లో పోలిసింగ్ నిర్ధారించడం, సరిహద్దుల్లో జరిగే నేరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, సరిహద్దుల్లో భద్రతా భావాన్ని పెంపొందించే పని కూడా వీరిపై ఉంటుంది.

బి ఎస్ ఎఫ్ లో మొత్తం 192 బెటాలియన్లు ఉన్నాయి. ఇందులోనే 3 బెటాలియన్లు సరిహద్దుల్లో విపత్తులు జరిగినప్పుడు విపత్తు

చొరబాటు యత్నాలను అడ్డుకోవడం

- ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఇంకా ఆధునిక పరికరాలను వినియోగించి బి ఎస్ ఎఫ్ తన వ్యూహాత్మక సామర్థ్యాలను విస్తరించింది. దేశ పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో అరాచకశక్తులు వినియోగించే డ్రోన్‌లకు సాంకేతిక పరిష్కారాలు కనుగొనేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను బి ఎస్ ఎఫ్ అమలు చేస్తోంది.
- 2020లో గత కొద్ది నెలలుగా పాకిస్థాన్ కార్యకలాపాలు తారాస్థాయికి చేరుకోవడం చూశాం. సరిహద్దు ఉగ్రవాదం, కాల్పుల విరమణ ఉల్లంఘనలు, ఆయుధాలు వదలడం కోసం డ్రోన్ల వాడకం, మాదకద్రవ్యాల స్మగ్లింగ్, సొరంగాల ద్వారా చొరబాటు ప్రయత్నాలు వంటి పాకిస్థాన్ చేపట్టిన అనేక పనులను చూశాం.
- జూన్ 20, 2020న బి ఎస్ ఎఫ్ దళాలు జమ్మూలోని కతువా జిల్లా సరిహద్దు ప్రాంతంలో పాకిస్థాన్ డ్రోన్ ని కూల్చివేశాయి.
- 2020 ఆగస్ట్ 22న పంజాబ్‌లోని ఖేంకరన్ సరిహద్దు ప్రాంతంలో మాదకద్రవ్యాలు, ఆయుధాల అక్రమ రవాణాని బి ఎస్ ఎఫ్ దళం అడ్డుకుని, అయిదుగురు ఉగ్రవాదులను హతమార్చి ఆయుధాలు, మందుగుండు సామగ్రి, మాదకద్రవ్యాలను భారీ మొత్తంలో స్వాధీనం చేసుకుంది.
- 2020 సెప్టెంబర్ 9న బి ఎస్ ఎఫ్ దళాలు... రాజస్థాన్‌లోని గంగానగర్ ప్రాంతంలో చొరబాటు ప్రయత్నాలను విఫలం చేసి ఇద్దరు పాకిస్థాన్ చొరబాటుదారులను హతమార్చారు.
- 2020 నవంబర్ 8న కాశ్మీర్‌లో నియంత్రణ రేఖ వద్ద విధి నిర్వహణలో ఉన్న సిటి సుధీప్ సర్కార్ అక్రమ చొరబాటు ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. ఆ ప్రయత్నంలోనే ఉగ్రవాదుల ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలుకోల్పోయారు.
- 2020 నవంబర్ 22న జమ్మూలోని సంబా అంతర్జాతీయ సరిహద్దు ప్రాంతంలో పాకిస్థాన్ నుంచి వచ్చే ఒక సొరంగ మార్గాన్ని బి ఎస్ ఎఫ్ దళం కనుగొంది. నాగ్రోటా లో 2020 నవంబర్ 19న చనిపోయిన ఉగ్రవాదులు ఈ సొరంగ మార్గాన్ని వినియోగించినట్టు తెలుస్తుంది.
- తూర్పు సరిహద్దు ప్రాంతంలో మోహరించిన బి ఎస్ ఎఫ్ దళాలు మిజోరాంలో దేశ వ్యతిరేక శక్తులు చేస్తున్న ఆయుధాల అక్రమ రవాణా ప్రయత్నాన్ని సెప్టెంబర్ 28 2020న విజయవంతంగా అడ్డుకుంది. 29 ఎకె సిరీస్ రైఫిల్స్ ను, భారీ మొత్తంలో మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకుంది. దేశ విద్రోహ శక్తులు చేసే ప్రతీ ప్రయత్నాన్నీ బి ఎస్ ఎఫ్ విజయవంతంగా అడ్డుకుంటోంది.

నిర్వహణ కోసం పనిచేస్తాయి. సుమారు 2.65 లక్షల మంది సాహసోపేతులైన పురుషులు, మహిళలను కలిగిన అత్యంత శక్తివంతమైన దళం. ఫిరంగి రెజిమెంట్లు, గాలి, నీటి విభాగాలు, ఒంటెలతో కూడిన విభాగం, డాగ్ స్క్వాడ్లు, కమాండో యూనిట్లు ఎల్లప్పుడూ వీళ్ళకు అందుబాటులో ఉంటాయి.

కమ్యూనికేషన్ ఏర్పాట్లు, బలమైన శిక్షణకు కావలసిన మౌలిక సదుపాయాలు, మెరుగైన వైద్య సదుపాయాలతో బి ఎస్ ఎఫ్ ప్రపంచంలోనే అతి పెద్ద సరిహద్దు భద్రతా సిబ్బందిగా ఉంటూ ఇండియాస్ ఫస్ట్ లైన్ ఆఫ్ డిఫెన్స్‌గా ప్రసంశలు అందుకుంది.

జీవన్ పర్యంత్ కర్తవ్య్ (జీవితాంతం బాధ్యతగా ఉంటాము) అనే నినాదంతో మార్గనిర్దేశాన్నిస్తుంది. 1971లో బాంగ్లాదేశ్ విముక్తి కోసం జరిగిన యుద్ధంలో బి ఎస్ ఎఫ్ పాత్ర ఎనలేనిది. శతృత్వం చెలరేగడానికి ముందు ముక్తీ వాహిని సన్నాహాలకు సహాయం చేయవలసిందిగా ఈ సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. 1999 మే-జూలై వరకు కార్గిల్ ప్రాంతంలో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో సైన్యంతో కలిసి సమన్వయంచేసుకుంటూ బి ఎస్ ఎఫ్ వీరోచితంగా పోరాడింది. దేశ ఐక్యతను కాపాడింది. ఈ రక్షణా దళం అటు పాకిస్థాన్, ఇటు బంగ్లాదేశ్ రెండు అంతర్జాతీయ సరిహద్దుల్లో విపత్కర పరిస్థితులను లెక్కచేయకుండా ప్రాణాలకు తెగించి భద్రత కల్పిస్తున్నది. జమ్మూ కాశ్మీర్ మంచుకి, రాజస్థాన్ ఎడారుల్లో, గుజరాత్ సర్ క్రీక్ ప్రాంతాల్లో, పశ్చిమ బెంగాల్ సుందర్బన్ డెల్టాలో, అస్సాం వరద ప్రాంతాల్లో, మిజోరాం, త్రిపురలోని దట్టమైన అడవుల్లో మలేరియా ప్రాంతాల్లో బి ఎస్ ఎఫ్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్నది. దేశ రక్షణ కోసం నియంత్రణ రేఖల్లో బి ఎస్ ఎఫ్ జవాన్లు మోహరించబడి ఉంటారు. అంతేకాకుండా 1965 నుండి బి ఎస్ ఎఫ్ ని దేశంలో అంతర్గత భద్రత కోసం,

బిఎస్ ఎఫ్ ఆధునికీకరణ

జాతీయ భద్రతకు సంబంధించిన సవాళ్ళను ఎదుర్కొనడానికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబిస్తూ బి ఎస్ ఎఫ్ ఆధునికీకరణ మార్గంలో పయనిస్తోంది. అన్ని రంగాల కార్యకలాపాలను సమర్థవంతంగా పూర్తిచేస్తోంది. ఆధునిక ఆయుధాలు, కమ్యూనికేషన్, నిఘా వ్యవస్థలు, ఆధునిక పరికరాల సాంకేతికతతో సరిహద్దు ప్రాంతాల నిర్వహణ కోసం పాటుపడుతోంది. ఆధునీకరణకోసం చేపట్టే అంశాలు ఇలా వున్నాయి. :

- రక్షణ సామగ్రి పరిష్కారాలు
- నిఘా పరిష్కారాలు
- రాత్రిపూట చేసే పోరాటంలో ఆధిపత్యం
- మెరుగైన ఫైర్ పవర్
- ప్రాణాంతక అల్లర్ల నియంత్రణ సామగ్రి
- ఫూల్ - ప్రూఫ్ సమాచార వ్యవస్థ
- యుద్ధ క్షేత్రం నిర్వహణ వ్యవస్థ
- శిక్షణా సహాయాలు

ఇంకా, సమగ్రమైన ఇంటిగ్రేటెడ్ బోర్డర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (CIBMS), హానికలిగే అవకాశమున్న ప్రాంతాలకు సాంకేతిక పరిష్కారాలు ఉపయోగిస్తున్నారు. ఇది తగిన ఆదేశాలతో నిఘా పరికరాలు, నియంత్రణ వ్యవస్థతో వివిధ సెన్సార్ల ఏకీకరణను కలిగి ఉంటుంది.

బాధలో, అవసరంలో ఉన్న ప్రజల సహాయార్థం

కోవిడ్-19 మహమ్మారి విజృంభించిన ప్రస్తుత పరిస్థితుల్లో సరిహద్దు ప్రాంతాల్లో జవాన్ల పనితీరు, అంకితభావం ప్రశంసనీయం. దేశంలో వివిధ ప్రాంతాల్లో విధి నిర్వహణలో పాల్గొన్న వీరు ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు భరోసా ఇచ్చారు. ఉచిత రేషన్ పంపిణీ, వైద్య శిబిరాలు నిర్వహించడం, ప్లాస్మా దానం అత్యంత ప్రశంసనీయం. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న లక్ష్యాలను సాధించడానికి బి ఎస్ ఎఫ్ తన కార్యకలాపాలను కింది స్థాయి నుంచి చేపట్టింది. సరిహద్దు ప్రాంతాల రక్షణతోపాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో యువతకు అవసరమైన సౌకర్యాలను అందజేస్తూ, మిలటరీలో నియామకాల పట్ల వీరికి అవగాహన కల్పించడం కూడా ఈ దళం ప్రాథమిక బాధ్యతగా తీసుకుంది.

తిరుగుబాటు అణచివేత విధుల కోసం కూడా వినియోగిస్తున్నారు. 1990లో జమ్మూకాశ్మీర్‌లో జరిగిన తిరుగుబాటులో బి ఎస్ ఎఫ్ ని రంగంలోకి దింపారు. 1990 నుంచి 2005 వరకు ఈ రక్షణా దళం వివిధ యాంటీ మిలిటెన్సీ ఆపరేషన్లలో పాల్గొని ఎందరో ఉగ్రవాదుల వ్యూహాలను నిర్వీర్యం చేసింది. 11,000 పైగా మిలిటెంట్లను ప్రభుత్వానికి పట్టించింది. 1,000 పైగా ఉగ్రవాదులు లొంగిపోయారు.

ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా ప్రాంతాల్లో వామపక్ష తీవ్రవాదులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం 2009 డిసెంబర్ నుంచి ఈ రాష్ట్రాల్లో బి ఎస్ ఎఫ్ జవాన్లను మోహరించింది. అంతర్గత భద్రత కోసం, తిరుగుబాటుదారుల అణచివేత కోసం యాంటీ నక్సల్ ఆపరేషన్‌లో బి ఎస్ ఎఫ్ అంకితభావంతో పనిచేసి వృత్తి పట్ల నిబద్ధత చాటుకుంది. ఈ సమయంలో విధి నిర్వహణలో 1922 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ప్రతీ సంవత్సరం అంతర్జాతీయ శాంతి పరిరక్షణ కోసం ఐక్యరాజ్యసమితి నిర్వహించే సదస్సులో బి ఎస్ ఎఫ్ దళం ప్రాతినిధ్యం వహిస్తుంది. ప్రపంచంలోనే అతి పెద్ద సరిహద్దు భద్రతా దళం అత్యాధునిక సాంకేతికతతో కవాతు నిర్వహిస్తుంది. బి ఎస్ ఎఫ్ మన సరిహద్దుల్లో అత్యంత ధైర్య సాహసాలతో పోరాడుతూ, సరిహద్దు ప్రాంత ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందిస్తూ వారికి సహకారాన్ని అందిస్తుంది. దక్షిణ ఆసియాలో ప్రబలంగా ఉన్న భౌగోళిక రాజకీయ పరిస్థితుల కారణంగా మన దేశానికి ఇతర దేశాల నుంచి బెదిరింపులు అనేవి సంప్రదాయబద్ధంగా ఎంతమాత్రం లేవు. సాధారణంగా దేశంలో మన విరోధులు, జాతీయ వ్యతిరేక అంశాలు రకరకాల సాంకేతికలతో, వ్యూహాలతో రక్షణ పరిస్థితిని అస్థిరపరిచే ప్రయత్నం చేస్తారు. బి ఎస్ ఎఫ్ ఉన్నతమైన కఠినమైన శిక్షణ, గుండె ధైర్యం కారణంగా వారు ఇలాంటి వ్యూహాలను విజయవంతంగా ఛేదించగలుగుతున్నారు. దేశంలో ఈశాన్య రాష్ట్రాల్లో, పంజాబ్, జమ్మూకాశ్మీర్ వంటి ప్రాంతాల్లో అంతర్గత భద్రతా విధులను నిర్వర్తించడంలో కూడా బి ఎస్ ఎఫ్ సత్తా చాటుకుంది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఇటీవల జరిగిన ఎన్నికల సమయంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో కూడా బిఎస్ ఎఫ్ ముఖ్య భూమిక నిర్వహించింది. పాకిస్థాన్ నీచమైన ఉద్దేశాల కారణంగా పశ్చిమ సరిహద్దు కూడా సున్నితంగా తయారైంది. సరిహద్దు దళాలు విస్తరించడంతో జాతి వ్యతిరేక శక్తుల పన్నాగాలు విఫలమవుతూ ఉగ్రవాదులు, చొరబాటుదారులు, స్మగ్లర్లకు నిరాశ కలిగిస్తున్నాయి. ■

మారు మూల ప్రాంతాలకు విస్తరించిన అభివృద్ధి

అభివృద్ధి సాధనలో కనెక్టివిటీ అనేది కీలకం. మారుమూల ప్రాంతాలైన లక్షదీవుల్లోను, ఈశాన్య రాష్ట్రాల్లోను అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంద్వారా ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాల సాధనకోసం మార్గం సుగమం అవుతోంది.

నిర్ణయం :

- చెరకు రైతుల సంక్షేమం కోసం రూ. 3500 కోట్ల రాయితీలివ్వడానికిగాను ఆర్థిక కార్యకలాపాల కేబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది.

ప్రయోజనాలు:

- 60 లక్షల మెట్రిక్ టన్నుల పంచదార మిగులు నిల్వలను ఎగుమతి చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఎగుమతుల ద్వారా వచ్చిన ఆదాయాన్ని నేరుగా పంచదార రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది.
- ఈ నిర్ణయం కారణంగా పంచదార రైతులకు ఇవ్వాల్సిన పాతబాకీలను చెల్లించడం జరిగింది. పంచదార మిల్లులు రైతులకు చెల్లించాల్సిన బకాయిల్ని ఆ మిల్లుల తరఫున నేరుగా రైతుల ఖాతాల్లోని జమ చేయడం జరిగింది.

నిర్ణయం

- ఈశాన్య ప్రాంత విద్యుత్ వ్యవస్థ అభివృద్ధి ప్రాజెక్ట్ (ఎన్ ఇ ఆర్ పి ఎస్ ఐ పి) అంచనా వ్యయ సవరణకు (ఆర్ సి ఇ) కేబినెట్ ఆమోదం. సవరించిన అంచనా వ్యయం రూ. 6, 700 కోట్లు.

ప్రయోజనాలు

- ఈ నిర్ణయం కారణంగా ఈశాన్య రాష్ట్రాలైన అస్సాం, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, త్రిపుర లలో విద్యుత్ పంపిణీ, సరఫరా వ్యవస్థలు బలోపేతమవుతాయి. తద్వారా ఆ రాష్ట్రాల్లో ఆర్థిక అభివృద్ధి సాధనలో అది ప్రధానమైన ముందడుగు అవుతుంది.
- ఈ పథకం కారణంగా ఈశాన్యా రాష్ట్రాల్లో ప్రజల తలసరి విద్యుత్ వినియోగం పెరుగుతుంది. అది ఆ ప్రాంతాల్లోని ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తుంది.

నిర్ణయం

- ప్రజల వినియోగం కోసం వై ఫై సేవలను ఏర్పాటు చేయడంలో భాగంగా పబ్లిక్ డాటా ఆఫీస్ అగ్రిగేటర్స్ ఏర్పాటు చేసే పబ్లిక్ వైఫై నెట్ వర్కులపైన ఎలాంటి లైసెన్స్ ఫీజుల విధింపు వుండదు.

ప్రయోజనాలు

- ఈ నిర్ణయం కారణంగా పబ్లిక్ వై ఫై నెట్ వర్కులు వృద్ధి చెందుతాయి. దేశంలో బ్రాడ్ బ్యాండ్ ఇంటర్ నెట్ విస్తరిస్తుంది.
- కోవిడ్ -19 మహమ్మారి కారణంగా దేశవ్యాప్తంగా స్థిరమైన , అత్యంత వేగమైన బ్రాడ్ బ్యాండ్ ఇంటర్ నెట్ సేవలు గణనీయంగా పెరిగాయి. 4 జి మొబైల్ కవరేజీ లేని ప్రాంతాల్లోనూ పెద్ద సంఖ్యలో వినియోగదారులకు సేవలందించాల్సిన పరిస్థితి వచ్చింది. అందరికీ మెరుగైన ఇంటర్ నెట్ సేవలందించాలంటే పబ్లిక్ వైఫై ఏర్పాటు అవసరం.

నిర్ణయం

- కొచ్చి, లక్షదీవుల మధ్యన సబ్ మెరైన్ ఆప్టికల్ ఫైబర్ కేబుల్ కనెక్టివిటీ ఏర్పాటుకోసం రూ. 1, 072 కోట్ల వ్యయానికి కేబినెట్ ఆమోదం.

ప్రయోజనాలు

- ఈ ప్రాజెక్టు ద్వారా కొచ్చికి, లక్షదీవుల్లోని 11 దీవులకు మధ్యన పూర్తిస్థాయి సబ్ మెరైన్ ఆప్టికల్ ఫైబర్ కేబుల్ (ఓఎఫ్ సి) ద్వారా ప్రత్యక్ష కమ్యూనికేషన్ లింకును ఏర్పాటు చేయడం జరుగుతుంది.
- ఆయా ప్రాంతాల్లోని ప్రజల ముంగిటకే ప్రధానమైన ఎలక్ట్రానిక్ గవర్నెన్స్ సేవలను అందజేయడం జరుగుతుంది. తద్వారా ఆయా ప్రాంతాల్లో మత్స్య సంపద , కొబ్బరి ఆధారిత పరిశ్రమలు , అత్యధిక విలువకలిగిన పర్యాటక రంగం, టెలీ విద్య ద్వారా విద్యారంగం, టెలి మెడిసిన్ కారణంగా ఆరోగ్యభద్రతా రంగం అభివృద్ధి చెందుతాయి.

నరేంద్ర మోదీ : ఆత్మనిర్భర్ భారత్ ఉద్యమాన్ని బలోపేతం చేయడానికిగాను ప్రతి భారతీయుడు కృషి చేస్తున్నాడు. అందరూ కలిసి వోకల్ ఫర్ లోకల్ నినాదాన్ని ముందుకు తీసుకుపోతున్నారు.
ప్రైవేటు రంగం సామర్థ్యాలపట్ల దేశానికి పూర్తి స్థాయిలో నమ్మకం వుందనడానికి ఇది నిదర్శనం. దేశీయ అవసరాలనే కాకుండా అంతర్జాతీయంగా సత్తా చాటడంలో మన ప్రైవేటు రంగ సత్తాకు ఇది నిదర్శనం.

రక్షణ మంత్రి కార్యాలయం : 1950లు, 1960లతో పోలిస్తే నేటి భారతదేశం చాలా మారిపోయింది. మీలాంటి వ్యాపారవేత్తలు వారి వారి రంగాల్లో విజేతలుగా నిలిచారు. భారతదేశంలోను, విదేశాల్లోను మీరు సాధించిన విజయాలద్వారా మీలో విశ్వాసం పెరిగింది. మీకు విశ్వాసంతోపాటు ప్రపంచవ్యాప్తంగా నిర్ణయాలను ప్రభావితం చేసే శక్తి వుంది.

అమిత్ షా : ఈశాన్యప్రాంత విద్యుత్ వ్యవస్థ అభివృద్ధి ప్రాజెక్ట్ కోసం (ఎన్ ఇ ఆర్ పి ఎస్ ఐ పి) సవరించిన అంచనా వ్యయం రూ. 6, 700 కోట్లకు కేబినెట్ ఆమోదం తెలిపింది.
మన ఈశాన్య ప్రాంత సమగ్ర ఆర్థిక అభివృద్ధి సాధనపట్ల ప్రధాని శ్రీ నరేంద్ర మోదీకి వున్న చిత్తశుద్ధికి ఈ నిర్ణయమే నిదర్శనం.

నితిన్ గడ్కరీ : నూతన ఆవిష్కరణలు, ఔత్సాహిక పారిశ్రామికతత్వం, సమాచార సాంకేతికత, విజయవంతమైన విధానాలు..వీటిని సాధారణంగా విజ్ఞానంగా పేర్కొంటాం. ఈ విజ్ఞానాన్ని సంపదగా, ఆదాయంగా మార్చడంపైనా, వ్యర్థాలనుంచి స్థిరమైన అభివృద్ధిని సాధించడంపైనా దేశ భవిష్యత్తు ఆధారపడి వుంటుంది.

నరేంద్ర సింగ్ తోమర్ : చెరకు సాగు రైతులకు మేలు చేయడానికి ప్రభుత్వం అద్భుతమైన నిర్ణయాలు తీసుకున్నది. చెరకు రైతుల లాభంకోసం రైతులకు చెల్లించే రాయితీ డబ్బులను నేరుగా వారి అకౌంట్లలోనే జమ చేయడం జరుగుతుంది. ఈ నిర్ణయం వల్ల ఐదు కోట్ల రైతులకు 3, 500 కోట్ల రూపాయల లబ్ధి చేకూరుతుంది.

పీయూష్ గోయల్ : రేణిగుంటనుంచి ఢిల్లీవరకూ దూద్ దురంతో ద్వారా పాలను సరఫరా చేసే కార్యక్రమం ఐదు కోట్ల లీటర్ల మైలురాయిని దాటింది. 37 రోజుల్లో ఒక కోటి లీటర్ల పాలను సరఫరా చేస్తున్నారు.

PM sets off 50th jubilee fete of victory over Pak

Lights victory torch; Year to be called Swarnim Vijay Varsh

PAWAN BALI | DC
NEW DELHI, DEC. 16

Prime Minister Narendra Modi on Wednesday lit the 'Swarnim Vijay Mashaal' from the National War Memorial's eternal flame marking the launch of the 50th anniversary celebrations of India's decisive victory over Pakistan in the 1971 war, which led to the creation of Bangladesh.

This year is also being celebrated as 'Swarnim Vijay Varsh'.

"On Vijay Diwas we recall the unwavering courage of our armed forces that resulted in a decisive victory for our nation in the 1971 war. On this special Vijay Diwas, had the honour of lighting the 'Swarnim Vijay Mashaal' at the National War Memorial," Mr Modi said in a tweet.

Four Victory Mashaals (flames) will be carried to different parts of the country, including to villages of Param Vir Chakra and Maha Vir Chakra awardees of the 1971 war.

The soil from the awardees' villages and from the areas where major battles were fought

Prime Minister Narendra Modi lights the 'Swarnim Vijay Mashaal' on Vijay Diwas which commemorates the victory over Pakistan in the 1971 war that led to the independence of Bangladesh, at the National War Memorial in New Delhi. — PTI

Each year, December 16 is celebrated as "Vijay Diw... commemorate ... Indi... over ... Th... ally ... exe... arm... he... rie...

of world history. It was on this day that the largest military surrender after ...

This year various commemorative events will be held across India in which war veterans ... felicitated and ...

Modi to attend AMU centenary celebration

ALIGARH: Prime Minister Narendra Modi will be the chief guest at the centenary celebrations of the Aligarh Muslim University (AMU) on December 22, officials said. He will attend the function via video conference along with Union education minister Ramesh Pokhriyal. AMU vice chancellor Tariq Mansoor thanked the PM for accepting the invitation.

'Great honour': UK PM to be R-Day chief guest

Prasun Sonwalkar
letters@hindustantimes.com

LONDON: Prime Minister Boris Johnson has accepted India's invitation to be the chief guest at Republic Day celebrations on January 26 — the second UK prime minister to attend the event after John Major in 1993 — and has asked India to join the G7 summit to be hosted by the UK next year.

10 Downing Street announced on Tuesday that Johnson will travel to India in January 2021 to strengthen a key strategic relationship which supports jobs and investment across the UK as part of his first major bilateral visit since taking office, and the

DECEMBER 3: HT was the first to report that PM Narendra Modi had formally invited Johnson to be the Republic Day chief guest

guest in a November 27 telephone conversation.

Johnson has written to Prime ...

side South Korea and Australia, as part of his ambition to work with a group of like-minded democracies to advance shared interests and tackle common challenges.

An official spokesperson said the trip will kick off a significant year for Global Britain, when the UK will host both the G7 leaders' meeting and the United Nations climate change conference. It will also host a global education conference aimed at getting girls into school, and an event to mark the first meeting of the UN General Assembly in London in 1946.

"The Prime Minister will use his visit to India to boost our cooperation in areas that matter ...

Modi, UK Foreign Secretary discuss 'vaccines hub' launch

OUR BUREAU
New Delhi, December 16

UK Foreign Secretary Dominic Raab met Prime Minister Narendra Modi on Wednesday and discussed issues related to the strategic partnership between the two countries including the collaboration on tackling the Covid-19 virus.

"The Foreign Secretary met PM Modi to discuss the UK and India working together as a force and launching the pioneering new vaccines hub, which will share best practice for regulation and clinical trials, and foster innovation. He also visited a D... Oxford/... will be ... cial rel... British ... New De...

Exper... UK will ...

new virtual hub to deliver vaccines for coronavirus and other deadly viruses, Raab said. The new hub will enable British and Indian experts to share knowledge on clinical trials and regulatory approvals and get vaccines to people who need them most in a safe and secure way.

India's Serum Institute is set to make over a billion doses of the Covid-19 vaccine developed by Oxford University and AstraZeneca. Unlike other vaccines, it can be stored at normal fridge temperatures, making it easier and cheaper to produce and keep and distribute around ...

Govt clears ₹3,500 cr aid for sugarcane farmers

Move to benefit 5 crore farmers, 5 lakh workers in sugar mills

DC CORRESPONDENT
NEW DELHI, DEC. 16

THIS SUBSIDY aims at covering expenses on marketing costs including handling, upgrading and other processing costs and costs of international and internal transport.

The government on Wednesday cleared financial assistance of ₹3,500 crore to sugar mills for the export of 60 lakh tonnes of sweetener during the ongoing marketing year 2020-21 as part of its efforts to help them clear outstanding dues to sugarcane farmers.

Briefing media after the meeting, information and broadcasting minister Prakash Javadekar said the Cabinet Committee on Economic Affairs (CCEA) has approved a subsidy of ₹3,500 crore on exports of 60 lakh tonnes of sweetener ...

farmers.

The dues will be directly credited to their accounts on behalf of sugar mills against the cane price dues, and the subsequent balance, if any, will be credited to mills' accounts.

Farmers sell their sugarcane to the sugar mills, however, they don't get their dues from the sugar mill owners as they have surplus sugar stock. To address this concern, the government has facilitated the evacuation of surplus ...

the sugarcane farmers.

The CCEA has approved the subsidy at the rate of ₹6 per kg for the current year, much lower than about ₹10.50 per kg in the 2019-20 marketing year keeping in view favourable international prices

According to official sources, the government will incur about ₹3,500 crore for this purpose, and this assistance would be directly credited into farmers' accounts on behalf of sugar mills against cane ...

credited to mill's account.

The decision will benefit five crore farmers and 5,00,000 workers employed in sugar mills and related ancillary activities. Sugar mills will be able to earn ₹18,000 crore revenue from the export, said Javadekar, who is also Union environment minister.

This subsidy aims at covering expenses on marketing costs including handling, upgrading and other processing costs and costs of international and internal transport and freight charges on the export of up to 60 LMT of sugar limited to Maximum Admissible Export Quota (MAEQ) allo...

PM: Oppn misleading tillers, govt ready to clear doubts

'Farmers' Interest Top Priority, New Laws Brought In With Honest Motive'

TIMES NEWS NETWORK

Dhordo (Kutch): As the farmers' agitation against the new central farm laws entered Day-20 with no signs of the deadlock getting resolved, PM Narendra Modi on Tuesday accused the opposition of "misleading" them and said that the same political parties that have now united to "confuse" the peasants were in favour of ushering in these reforms when they were in power.

"There is a big conspiracy by opposition parties to provoke and mislead farmers and try to scare them that the new farm laws will result in their land being usurped. I reiterate that our government is ready 24-hours to clear all their doubts and concerns," Modi said at Dhordo in ...

ANI

PM Narendra Modi meets people from all walks of life in Kutch on Tuesday

park, a desalination plant and a milk processing plant.

The PM reiterated that the demand for farm reforms was being voiced for years and several peasant organisations had been demanding that they get an option to sell their grains anywhere as per their choice. "The same par...

and could not usher in the reforms. But today the opposition has united to mislead the farmers," he said. "Does the dairy owner contracting milk purchase from you, ever take away your cattle? Does the person selling vegetables or fruits usurp land or property of the seller?"

the cattle breeders to do their business. "Dairy industry accounts for 25% of India's total agriculture sector produce in value terms and it is about Rs 8 lakh crores. This much more than the contribution of cereals and pulses," he said. "Today, the country is asking why the small and marginal farmers cannot be given similar freedom," he said.

Stating that the new farm laws have been brought in with "honest intention", Modi exuded confidence that the farmers will defeat all those elements who are trying to mislead them and playing politics by using them as a tool.

"From the very first day in the office, farmers' interests have been the top priority of the government. We have been constantly striving to see how ...

న్యూ ఇండియా

సమాచార్

పక్షపత్రిక

RNI No. :
DELTEL/2020/78829
January: 1-15, 2021

RNI Registered No. DELTEL/2020/78829, Delhi Postal License No DL (S)-1/3546/2020-22, WPP NO U (S)-94/2020-22, posting at BPC, Meghdoot Bhawan, New Delhi-110001 On 26-30 advance Fortnightly, (Publishing Date December 18, 2020, Pages-44)

"ప్రపంచంలో భారతదేశ బ్రాండ్‌కి ఈ దేశ యువతే ప్రాతినిధ్యం... బ్రాండ్ అంబాసిడర్లు. భారతదేశ సంస్కృతీ, సంప్రదాయాలకు మన యువతే ప్రాతినిధ్యం వహిస్తుంది. అందుకే మీ మీద పెట్టుకున్న అంచనాలు వేల ఏళ్ళ ప్రాచీన భారతదేశ అస్థిత్వం గర్వించే విధంగా మాత్రమే కాదు, 21వ శతాబ్దంలో ఆధునిక భారతావని అస్థిత్వాన్ని ప్రతిఫలించే విధంగా ఉండాలి."

- ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ

ప్రధాన మంత్రి ప్రసంగం కోసం ఈ క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయండి

(జెఎన్ యు క్యాంపస్సులో ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఆవిష్కృతమైన స్వామి వివేకానందుల విగ్రహం)

Editor: Kuldeep Singh Dhatwalia, Principal Director General, PIB, New Delhi

Published & Printed by: Satyendra Prakash, Director General, BOC on behalf of Bureau of Outreach and Communication

Published from Bureau of Outreach and Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi - 110003

Printed at Infinity Advertising services Pvt. Ltd. FBD-One Corporate Park, 10th Floor, New Delhi-Faridabad border, NH-1, Faridabad-121003 (Haryana)